


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

బుధవారం 28 జనవరి 2026

పేజీలు - 08







## మన ప్రభుత్వం

# పేదల ప్రభుత్వం

**ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**ప్రతి పేదవానికి అండగా ఉంటాం**

**టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు**



**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్:** మన కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని, ప్రతి పేదవానికి అండగా ఉంటామని రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. మంగళ వారం రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో అనారోగ్య సమస్యలు, ఆపదలో ఉన్న వారికి ఆర్థికంగా చేయూతను ఇవ్వడంలో ముందున్న కూటమి ప్రభుత్వం విడుదల చేసిన ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను చమర్తి జగన్ మోహన్ రాజు పంపిణీ చేశారు. పలు గ్రామాలలో పర్యటిస్తూ 3,20,00 ల చెక్కులను 5 మంది లబ్ధిదారులకు లబ్ధిదారుల ఇండ్ల వద్దనే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పేద ప్రజల ఆరోగ్య సమస్యల ..మిగతా 2పేజీలో

## కలసపాడులో రైతులను దోచుకుంటున్న

# ఎరువుల దుకాణదారులు

**బహిరంగంగా ఎరువుల దుకాణాల్లో ధరల దోపిడీ**

**ఫాస్పేట్ డిఏపి అదనంగా కావాలంటే 50 రూపాయలు**

**యూరియా కావాలంటే 500 ఇవ్వాల్సిందే**

**వ్యాపారులు రైతులకు బిల్లులూ ఇవ్వని వైనం**

**పట్టించుకోని వ్యవసాయ అధికారులు**

**ఎరువుల దుకాణాలలో కనిపించని ధరల పట్టికలు..**



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు పట్టణంలో ఎరువుల దుకాణదారులు రైతుల నుండి యూరియా, పాస్పెట్ అధిక ధరలు విక్రయిస్తూ దోచుకుంటున్నారు. ఈ విషయంపై అధికంగా డబ్బులు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తే రైతులపై దాడికి దిగుతున్న వైనం అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పంటల సాగు నేపథ్యంలో ప్రస్తుతం యూరియాకు డిమాండ్ ఎక్కువగా ఉంది. ఇదే అదనుగా భావించిన ఎరువుల దుకాణదారులు అధిక ధరులతో రైతులను దోచేస్తున్నారు. యూరియా 45 కేజీల బస్తా ఎమ్మార్పీ ధర రూ.266.50 ఉండగా కలసపాడు ఫెర్టిలైజర్స్ షాప్‌లో ఎరువుల దుకాణదారులు రూ.500 పైగా అమ్ముతున్నారు. అవసరం లేకున్న దుకాణదారులు యూరియాతో పాటు ఇతర ఎరువులకు కొనుగోలు చేస్తేనే ఇస్తానంటూ తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క అగ్రికల్చర్ అధికారులు తనిఖీలు చేయకపోవడంతో పట్టణంలోని ఎరువుల దుకాణ దారులు ఇష్టానుసారం రైతులు ఎక్కువ ..మిగతా 2పేజీలో

# వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల స్కాలర్ నాన్సీకి డాక్టరేట్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రొద్దుటూరు వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ శాఖ స్కాలర్ చిలమకూరు నాన్సీకి వైవియూ డాక్టరేట్‌ను ప్రకటించింది. ఆ శాఖ ఆచార్యులు డాక్టర్ ఎస్ కిరణ్ పర్యవేక్షణలో "దోసకాయ, ద్రాక్ష ఆకుల వ్యాధి గుర్తింపు కోసం యంత్ర అభ్యాస అల్గోరిథంల అభివృద్ధి ( డెవలప్మెంట్ ఆఫ్ మిషన్ లర్నింగ్ ఆల్గోరిథమ్స్ ఫర్ ద డిసీజ్ డిటెక్షన్ ఆఫ్ కుకుంబర్ అండ్ గ్రేప్ లీవ్స్)" అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి మార్గదర్శకం మేరకు నియమితులైన పరీక్షకుల బోర్డు అలానే వైవా వోస్ కమిటీ సిఫార్సుల ఆధారంగా చిలమకూరు నాన్సీ రాసిన థీసిస్ డాక్టరేట్ నకు అర్హత ఉన్నట్లు ప్రకటించారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య కె.ఎస్.వి కృష్ణారావు స్కాలర్ చిలమకూరు నాన్సీ కి పీహెచ్డీ నోటిఫికేషన్ ను ప్రకటించారు. నాన్సీ రాసిన పరిశోధన పత్రాలు ప్రముఖ జర్నల్స్ లో ప్రస్తుతమయ్యాయి. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా ఆమెను వైస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యా జి.జయచంద్ర రెడ్డి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ శాఖ అధ్యాపకులు, స్కాలర్లు, విద్యార్థులు అభినందించారు.

# కలసపాడులో రైతులను దోచుకుంటున్న ఎరువుల దుకాణదారులు..!

(మొదటి పేజీ తరువాయి)

ధరలు అమ్మకంతో రైతుల నుండి భారీగా దాచుకోవడం పరిపాటిగా మారింది. ఎరువుల దుకాణాలలో ధరల పట్టికతో వారు ఎంత చెబితే అంతా కొనుగోలు చేయవలసిన పరిస్థితి ఏర్పడినది. దుకాణదారులు ధరల పట్టికలు పలు ఎరువుల దుకాణాలలో ఏ రోజు ఎంత నిల్వలు ఉన్నాయో, వాటి ప్రస్తుత ధర ఎంత ఉందో తెలిపే పట్టికలు ఏ షాపులోనూ కనిపించడం లేదు. దీంతో రైతులకు ధరలు తెలియకు దుకాణదారుడు ఎంత చెబితే అంత చెల్లించుకుంటూ నష్టపోతున్నారు. వ్యవసాయ అధికారులు చొరవ తీసుకుని స్టాక్, ధరల పట్టిక ప్రతి వ్యాపారి నిర్వహించేలా చేయడం వలన రైతులకు ఏ రోజు ఎరువుల ధర ఎంత ఉందో తెలుస్తుంది. తద్వారా రైతులు మోసపోకుండా ఉండే అవకాశం ఉంది. అదేవిధంగా ఎరువుల దుకాణదారులందరూ కూటమిగా ఏర్పడి అధిక ధరలు విక్రయిస్తున్నప్పటికీ పట్టించుకోని వ్యవసాయ అధికారులు. మరి మామూలు అందుతున్నాయా ఏమోగాని రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలిసినప్పటికీ ఏమాత్రం స్పందించకపోవడంతో వ్యవసాయ అధికారులపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఎరువులు, పురుగు మందులు, విత్తన దుకాణాలలో రైతులు కొనుగోలు చేసిన వాటికి తప్పనిసరిగా బిల్లులు అందేలా వ్యవసాయాధికారులు చొరవ తీసుకోవాలి. బిల్లులు ఇవ్వకపోవడంతో రైతులు చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిల్లులు ఉంటే వారు కొన్న రకం, వాటి ధర, కంపెనీ నాణ్యత తదితర విషయాలు పరిగణలోకి తీసుకోవచ్చు. ఒకవేళ కొన్న ఎరువులు, విత్తనాల ద్వారా రైతుకు నష్టం వాటిల్లితే కొనుగోలు సమయంలోని బిల్లు ద్వారా సదరు రైతు ఫిర్యాదు చేయడానికి అవకాశం ఉంటుంది. వ్యవసాయ అధికారులు ఫిర్యాదులు అందిన సమయంలోనే కాకుండా మిగిలిన సమయంలో ఆకస్మిక



దాడులు నిర్వహిస్తే రైతులకు మంచి జరిగే అవకాశాలు ఉన్నాయి.

**రైతులతో సమావేశాలు నిర్వహించాలి**

వ్యవసాయశాఖ అధికారులు ఎల్లప్పుడూ రైతులతో, రైతు సంఘాల నాయకులతో సమావేశాలు నిర్వహించి వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. అంతే కాకుండా. వారితో సమావేశాలు ఏర్పాటు చేయడం వలన సీజన్లో వ్యాపారులు చేసే అవతవకల వలన రైతు మోసపోయే అవకాశం ఉండదు. ఇప్పటికైనా వ్యవసాయాధికారులు రైతు సంఘ నాయకులతో కూడా ఎప్పటికప్పుడు చర్చించి రైతుల సమస్యలు తెలుసుకోవాలి అధిక రేట్లు అమ్ముతున్న ఫెర్టిలైజర్ షాప్ ల యాజమాన్యాలపై చర్య తీసుకోవాలని మండల రైతులు కోరుకుంటున్నారు పై విషయాలపై వ్యవసాయ శాఖ అధికారులకు ఫోన్ చేయగా ఫోన్ అందుబాటు లేదు

# డ్రగ్స్‌పై సదస్సును జయప్రదం చేయాలి

## డివైఎఫ్ఐ కె.వి.పి.ఎస్ పిలుపు




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలనే నినాదంతో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ గురువారం నాడు స్థానిక ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీలో సదస్సు నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ, కెవిపిఎస్ నాయకులు తెలిపారు. ఈ సదస్సుకు ప్రముఖులు హాజరవుతారని, విద్యార్థులు, యువకులు, ప్రజలందరూ పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు కడపలోని స్థానిక జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు రఘు, నగర కార్యదర్శి నరసింహ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్?, గంజాయి వంటి మత్తు పదార్థాల వలన యువత కుటుంబాలకు, తల్లిదండ్రులకు దూరమవుతూ, కొందరు చెడు మార్గాల్లో నడిచి జైలుపాలవుతున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితులకు అడ్డుకట్ట వేయాలంటే సమాజమంతా చైతన్యవంతం కావాలని పేర్కొన్నారు.డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టే దిశగా అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నామని, అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు.

# మన ప్రభుత్వం పేదల ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)



విషయంలో ఎలాంటి రాజీ లేకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరంతరం ఆర్థిక సహాయం చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. అదే విధంగా అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపశమనాన్నిస్తుందని చమర్తి తెలియజేశారు.అంతకముందు సీఎం సహాయనిధి దరఖాస్తు చేసుకున్న వెంటనే ఆర్థిక చేయూత అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కి,నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఉప్పుగుంటపల్లె మరియు గంగాయపల్లె గ్రామాలలో రబీ పొలం పిలుస్తోంది కార్యక్రమం




**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు మండలంలోని ఉప్పుగుంటపల్లె, గంగాయపల్లె గ్రామాలలో రబీపొలం పిలుస్తోంది కార్యక్రమం మైదుకూరు మండల వ్యవసాయ అధికారి ఇ.బాల గంగాధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామాల్లో సాగు చేసిన మినుము, మొక్కజొన్న, నూగు పంటల స్థితిగతుల గురించి, పంటలో వచ్చే సమస్యల గురించి రైతులతో చర్చించడం జరిగింది.అలాగే ప్రభుత్వం ద్వారా వచ్చే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల గురించి అర్హులు, అనర్హులు ఎలా అవుతారు అనే దాని గురించి రైతులకు వివరించడం జరిగింది. రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు గురించి కూడా వివరించారు. గ్రామములోని రైతులు అందరూ రైతు సేవ కేంద్రం నందు పాస్ బుక్, ఆధార్, సెల్ నెంబర్ తీసుకొని వెళ్లి తప్పని సరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ – రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు నమోదు చేసుకోవాలి అని తెలియజేశారు. రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య అనేది ప్రభుత్వం ద్వారా అందించే వ్యవసాయ అనుబంధ పథకాలకు తప్పనిసరి అని తెలియజేశారు. ప్రస్తుతం రబీ పంట నమోదు కార్యక్రమం జరుగుతున్నది. రైతు సేవా కేంద్ర సిబ్బంది అందరూ తమ పరిధిలో ఉన్న గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలను నమోదు చేస్తారని తెలియజేశారు. మినుము, మొక్కజొన్న , సజ్జలు, మిరప, టమోటా, ఆకు కూరలు, రైతులు సాగుచేసిన ప్రతి పంటను తప్పనిసరిగా పంటను ముందు చేసుకోవాలని తెలియజేశారు. పంట చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ద్వారా సున్నా వడ్డీ పంట రుణాలు, పంట నష్ట పరిహారం, క్రాప్ ఇన్సూరెన్స్, కనీసం మద్దతు ధర, ప్రభుత్వం ద్వారా పంట కొనుగోలుకు మొదలగు వాటికి అవకాశం ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో సెరికల్చర్ అధికారి గుర్రప్ప మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలు గురించి పట్టుపురుగుల పెంపకం ద్వారా కలిగే ఉపయోగాలు గురించి రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది అనంతరం ఏవో ఆధ్వర్యంలో పంట పొలాలను సందర్శించి వాటిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో మైదుకూరు మండల వ్యవసాయ అధికారి ఇ.బాల గంగాధర్ రెడ్డి ,సెరికల్చర్ అధికారి గుర్రప్ప, వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.




# దోమలు దోమల వాలకుండా కవర్లు ఏర్పాటు



**పులివెందుల మేజర్‌న్యూస్:** రైతులు ఎంతో కష్టపడి సాగుచేసిన అరటిపంటలు కాపాడుకునేందుకు రైతులు వినూత్న ప్రయోగాలు చేస్తున్నారు. పులివెందుల మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో వేల ఎకరాల్లో అరటి పంటను రైతులు సాగు చేస్తున్నారు. సుమారు ఎకరాకు లక్ష రూపాయలు ఖర్చుపెట్టి అరటిపంటలు సాగు చేస్తే దోమల భారీ నుండి అరటి గెలలను కాపాడుకునేందుకు ఇలా కవర్లను ఆంటీ గెలలకు కడుతూ అరటిపండును కాపాడుకునేందుకు రైతులు వివిధ రకాల లో ఉన్న ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది ఏమైనా రైతుల కష్టాలను గుర్తించి ప్రభుత్వం అరటిపంటతో పాటు వివిధ రకాల పంటలకు గిట్టు బాటు ధర కల్పించాలని రైతన్నలు కోరుతున్నారు.

# విస్తారంగా కలింగర సాగు



**పులివెందుల,మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా కళింగర సాగు పై రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. నియోజకవర్గంలోని పులివెందుల లింగాల తొండూరు సింహాద్రిపురం వేంపల్లి వేముల చక్రాయపేట మండలాలలో సుమారు 500 ఎకరాల్లో కలింగర రైతులు సాగు చేసినట్టు అధికారులు చెబుతున్నారు. కలింగర సాగు చేయడం వల్ల తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చని ఉద్దేశంతో రైతులు కలింగర సాగును చేస్తున్నట్లు రైతులు అంటున్నారు. 90 రోజుల్లోనే వచ్చే ఈ కలింగర పంటలు వేసవికాలం వచ్చే సమయానికి మార్కెట్లో కలింగర కాయలు అందుబాటులో ఉంటాయి. 90 రోజుల్లో చేతికి వచ్చే కళింగర పంటపై విస్తారంగా సాగు చేసేందుకు రైతులు మక్కువ చూపుతున్నారని వ్యవసాయ అధికారులు అంటున్నారు

# ఘనంగా ఎలక్ట్రిషన్ దినోత్సవం




పీలేరు మేజర్ న్యూస్ : మార్కెట్ యార్డ్ సమీపంలోని జ్యోతిరావు పూలే సర్కిల్ వద్ద బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రీషియన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త థామస్ ఆల్వా ఎడిసన్ విద్యుద్దీపాన్ని ఆవిష్కరించిన అందరి జీవితాల్లో వెలుగు నింపారని ఆయన్ని గుర్తు చేసుకుని ఎలక్ట్రిషన్ డే జరుపుకుంటున్నామని కార్మికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఎలక్ట్రికల్ రంగంలోకి తాజాగా వచ్చిన కార్మికులకు థామస్ ఆల్వా ఎడిసన్ జీవితం, ఆయన చేసిన ఆవిష్కరణలు మరియు సమాజానికి అందించిన సేవల గురించి వివరించారు. భవిష్యత్తులో కూడా ఆయన గురించి తెలుసుకుంటూ, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కొత్త కార్మికులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రసూల్ బాషా, షణ్ముగం, మస్తాన్, ఈశ్వర్, మహేష్, ఏ. జాజు రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఎస్.బి సీఐ రాజా రమేష్



మదనపల్లి రూరల్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా స్పెషల్ బ్రాంచ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పసుపులేటి రాజా రమేష్ కు గౌరవ పురస్కారం దక్కింది.జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్గా రాజా రమేష్ అందించిన సేవలను గుర్తించిన జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ఆయనను ఉత్తమ సేవాపురస్కారం వరించింది.సోమవారం జిల్లా కేంద్రమైన మదనపల్లెలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాకలెక్టర్ నిశాంత్ కుమార్,ఎస్.పి.ధీరజ్ కునుబిల్లి చేతుల మీదుగా అవార్డు,ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఉత్తమ సేవా పురస్కారం లభించడం ఆనందంగా ఉందని,ఇదే స్ఫూర్తితో మరింత బాధ్యతగా విధులు నిర్వహిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# ఉత్తమ హోంగార్డ్ గా ప్రశంసా పత్రం అందుకున్న విశ్వనాథ్



పీలేరు మేజర్ న్యూస్ : 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మదనపల్లి పట్టణంలోని పరేడ్ గ్రౌండ్?లో జిల్లా స్థాయి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించి విధుల నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన అధికారులకు కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రజలకు న్యాయమైన సేవలు అందిస్తూ పోలీస్ శాఖలో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు పీలేరు అర్బన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న విశ్వనాథ్ హెచ్. జీ (376) పీలేరు పి.ఎస్ జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

# ఘనంగా మెరీనా మల్టీమీడియా 19వ వార్షికోత్సవ వేడుకలు

**- హాజరైన సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మౌలానా మొహియుద్దీన్ బాషా**

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మెరీనా మల్టీమీడియా ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు మరియు సంస్థ 19వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మౌలానా మొహియుద్దీన్ బాషా అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామజ్యోతి సొసైటీ వ్యవస్థాపకురాలు సుభద్ర మరియు మనం మీడియా ఛానల్ జిల్లా అధిపతి మధుసూధన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.భారత రాజ్యాంగం అందించిన హక్కులు,బాధ్యతలను ప్రతి పౌరుడు గుర్తించి దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.అలాగే మెరీనా మల్టీమీడియా 19 సంవత్సరాల విజయవంతమైన ప్రయాణాన్ని గుర్తుచేస్తూ,నాణ్యమైన కంప్యూటర్ మరియు మల్టీమీడియా విద్య ద్వారా యువతకు ఉపాధి మార్గాలు చూపుతున్నామని తెలిపారు.అతిథిగా పాల్గొన్న సుభద్ర మాట్లాడుతూ విద్యా రంగంలో మెరెనా మల్టీమీడియా చేస్తున్న సేవలను ప్రశంసించారు.గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు కూడా ఆధునిక సాంకేతిక విద్యను అందిస్తూ వారి జీవితాల్లో మార్పు తీసుకువస్తోందని పేర్కొన్నారు.మనం జిల్లా బ్యూరో మధుసూధన్ మాట్లాడుతూ మెరెనా మల్టీమీడియా సంస్థ 19 సంవత్సరాలుగా సాధించిన ప్రగతిని అభినందించారు.గణతంత్ర దినోత్సవం స్వేచ్ఛతో పాటు బాధ్యతను గుర్తుచేస్తుందని,విద్య మరియు నైపుణ్యాల ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో కోర్సుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు,మెడల్స్ ప్రదానం చేశారు.ఈ బహుమతులను సుభద్ర,మధుసూధన్ మరియు డాక్టర్ మౌలానా మొహియుద్దీన్ బాషా కలిసి విద్యార్థులకు అందజేశారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఇప్పటి వరకు మెరెనా మల్టీమీడియాలో 2000కుపైగా విద్యార్థులు శిక్షణ పొందగా,అందులో 1500కు పైగా విద్యార్థులు దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో ఉద్యోగాలు పొందడం సంస్థకు గర్వకారణమని తెలిపారు.ఈ వేడుకల్లో అధ్యాపకులు,విద్యార్థులు,సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# బ్యాంకుల సమ్మె స్తంభించిన పలు సేవలు!

పీలేరు మేజర్ న్యూస్ : ఈ నెల 23న చీఫ్ లేబర్ కమిషనర్?తో జరిపిన చర్చలు విఫలం కావడంతో సమ్మెకే మొగ్గు చూపుతున్నట్లు బ్యాంకు సంఘాలు పీలేరులోని స్టేట్ బ్యాంకు వద్ద మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమ్మె ప్రభావంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పంజాబ్ నేషనల్ బ్యాంక్ , బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి ప్రభుత్వ బ్యాంకుల్లో నగదు డిపాజిట్లు, విత్డ్రాయల్స్, చెక్కు క్లియరెన్స్ వంటి సేవలు స్తంభిస్తాయని, అయితే హెచ్డీఎఫ్సీ, ఐసీఐసీఐ, యాక్సిస్ వంటి ప్రైవేట్ రంగ బ్యాంకులు యథావిధిగా పనిచేస్తాయని, వారి ఉద్యోగులు కూడా ఈ సమ్మెలో పాల్గొనడం జరిగిందని. కానీ కొన్ని ప్రాంతాల్లో ఏటీఎంలలో నగదు కొరత ఏర్పడే అవకాశం ఉంటుందని. ప్రతి నెలా మొదటి, మూడు, ఐదో శనివారాలు బ్యాంకులు పనిచేస్తున్నాయని. అన్ని శనివారాలను సెలవు దినాలుగా ప్రకటించాలని వారానికి ఐదు రోజులు పని కోసం ఈ ప్రభుత్వ బ్యాంకుల సమ్మె సాగుతూ ఉందని ఉద్యోగ సంఘాల ప్రధాన డిమాండ్అని దీనిపై ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్?తో ఒప్పందం కుదిరినా, ప్రభుత్వం




నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కే శరత్ కుమార్, జె ప్రసాద్ బాబు రాజేష్, సోలోమాన్ రాజ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. బి వెంకట సురేష్, వేణుగోపాల్, కే కనకరాజ,లక్ష్మయ్య, డి రామకృష్ణ, డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్. ప్రసాద్, ధనమ్మ, ఎస్ నాగమణి, కెనరా బ్యాంకు ప్రతిభ, శ్రావణి, ఇండియన్ బ్యాంకు. విశ్వనాథం, హిమబిందు, మరియు బ్యాంక్స్ సిబ్బంది ఈ సమ్మెలో పాల్గొనడం జరిగినది.

# వత్తలూరు రైతు సేవా కేంద్రంలో రైతులకు యూరియా పంపిణీ

**రైతులు సాంకేతిక పద్ధతులను అవలంబించాలి**
**మండల వ్యవసాయ అధికారి ఎస్. ప్రవీణ్**



పుల్లంపేట మేజర్ న్యూస్ : పుల్లంపేట మండలంలోని వత్తలూరు రైతు సేవా కేంద్రంలో వత్తలూరు మరియు పుల్లారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన రైతులకు డీబీటీ (ఐడీ) పద్ధతిలో యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి శ్రీ ఎస్. ప్రవీణ్ గారు సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రైతుకు బయోమెట్రిక్ ఆధార్ నమోదు ద్వారా డీబీటీ పద్ధతిలో రెండు బస్తాలు చొప్పున యూరియా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులు యూరియాను అనవసరంగా అధికంగా వినియోగించకుండా, వ్యవసాయ శాఖ సిఫార్సుల మేరకు మాత్రమే ఉపయోగించాలని సూచించారు. నత్రజని ఎరువులను అధికంగా వినియోగించడం వల్ల తెల్ల దోమ వంటి రసం పీల్చే పురుగుల ఉధృతి పెరుగుతుందని, పంటలు అతిగా పెరిగి సున్నితంగా మారి దిగుబడులపై ప్రతికూల ప్రభావం చూపుతాయని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా "పొలం పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా వరి పొలాలను సందర్శించి, సాంప్రదాయ పద్ధతులకు బదులుగా ఆధునిక సాంకేతిక పద్ధతులను అవలంబించి వరి నాట్లు వేయాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, గ్రామ ఉద్యాన సహాయకులు రెడ్డి ప్రవీణ్, విష్ణు కాంత్, మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# అఫ్కాఫ్ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని జయప్రదం చేయాలి

**- రాయలసీమ వ్యక్తికి మొదటిసారిగా చైర్మన్ కేటాయించడం హర్షం**
**- రాజంపేట పార్లమెంట్ బెస్త సాధికార కమిటి అధ్యక్షులు కదిరి దుర్గప్రసాద్ వెల్లడి**




మదనపల్లె,మేజర్ న్యూస్ : ఈనెల 29న ఆంధ్రప్రదేశ్ అఫ్కాఫ్ చైర్మన్ యాటగిరి రాంప్రసాద్ ప్రమాణం స్వీకార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాజంపేట పార్లమెంట్ బెస్త సాధికార కమిటి అధ్యక్షులు కదిరి దుర్గ ప్రసాద్ (బొంబాయి దుర్గా) పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక ది మదనపల్లె ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం మొట్టమొదటిసారిగా రాయలసీమలో కడపకు చెందిన వ్యక్తికి అఫ్కాఫ్ చైర్మన్ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు.విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు 29వ తేదీ ఉదయం 9 గంటలకు జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మత్స్యకారులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.టిడిపి బడుగు, బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని గుర్తుచేశారు.యాటగిరి రాంప్రసాద్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించడంతోపాటు ఉద్యమాలు పోరాటాలు చరిత్ర ఉందని,అలాంటి వ్యక్తికి ఆప్కాఫ్ చైర్మన్ పదవి రావడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలోను ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ, తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడ్డారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రజక సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు ముదిమడుగు రామ్మూర్తి,మురళి, చంద్రశేఖర్,మల్లికార్జున, కోళ్ళబైలు రెండు గ్రామ అధ్యక్షులు రెడ్డిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన భవన నిర్మాణం కొరకు కొర్రపాటి బ్రదర్స్ 20 వేలు విరాళం



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని జగనన్న కాలనీకి వెళ్లే 100 అడుగుల రోడ్ మార్గంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన సముదాయ నిర్మాణం కొరకు పట్టణానికి చెందిన కొర్రపాటి బ్రదర్స్ కిరణ్, నవీన్ లు 20 వేల రూపాయలు విరాళం మొత్తాన్ని వారి నివాసం నందు మంగళవారం సేవాసమితి అధ్యక్షులు రాజు కి అందజేశారు. ఈ సందర్భంగా కొర్రపాటి బ్రదర్స్ కిరణ్, నవీన్ లు మాట్లాడుతూ విద్య, వైద్య, పర్యావరణ విభాగాలతో పాటు కోవిడ్ లాంటి ప్రకృతి విపత్తు లాంటి అన్ని సామాజిక సేవలలోను ఎన్నో సంవత్సరాలుగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి వారు నిర్వహిస్తున్న సేవలు మరువలేనివి అని అలాగే భవిష్యత్‌లో ఈ సంస్థ నేత్రదానం, యువత, మహిళలకు ఉచిత శిక్షణ కార్యక్రమాలతో ఉపాధి మార్గాల దృష్ట్యా అలాగే పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు అలాగే పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణా లాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతి కొరకు భవన సముదాయం ఎంతైనా అవసరం ఉంది. పలు సామాజిక సేవలలో భాగంగా మా వంతు బాధ్యత గా ఈ విరాళం అందజేసినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్ లో ఈ సేవాసమితి నిర్వహించే కార్యక్రమాలకు మా వంతు బాధ్యతగా మరింత సహాయ సహకారాలు అందజేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తమ సంస్థ తరపున నిర్మిస్తున్న నూతన భవన సముదాయ నిర్మాణంలో భాగస్వాములైన కొర్రపాటి బ్రదర్స్ అయిన కిరణ్ నవీన్‌లు ఇప్పటికే తమవంతు సామాజిక బాధ్యతగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండటం అభినందనీయం అని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగంచేసుకోవాలి

**పశు వైద్య శిబిరాల తనిఖీ**

**పర్యవేక్షణ అధికారి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ టీ.వి. సుధాకర్**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలంలోని కృష్ణంపల్లె గ్రామపంచాయతీలో పశుసంవర్ధశాఖ మరియు రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పశు వైద్య ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. పశు వైద్య శిబిరం ను జాయింట్ డైరెక్టర్ డాక్టర్ టీ. వి. సుధాకర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పాడి పశువులకు సరైన సరైన పోషణ పెట్టుకొని సరైన సమయంలోచూలు కట్టించుకుంటే రైతు ఎంతగానో లబ్ధి పొందుతాడని అవగాహన కల్పించడం జరిగింది. ఈ శిబిరంలో పశువులకు 8గర్భకోశవ్యాధులకు చికిత్స, 41దూడలకు నట్టల నివారణమందులు, 55సాధారణ చికిత్స, 1320 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. అలాగే 75 గొర్రెలకు ఇన్సూరెన్స్ చేయడం జరిగింది. అలాగే లింగ నిర్ధారణ వీర్యం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు పశుసంవర్ధక ఉపసంచాలకులు డాక్టర్ వీర బ్రహ్మము, జిల్లా పశు ఘూనాభివృద్ధి కార్యనిర్వాక అధికారి డాక్టర్ రాజా తిమ్మారెడ్డి, ప్రొద్దుటూరు ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ధనుంజయ రెడ్డి, కానగూడూరు పశువైద్యాధికారి డాక్టర్ రవీంద్ర రెడ్డి,, విఏ లక్ష్మి కాంత్ , విహెచ్ ఏ లు అరిఫ్, మహిత , సుప్రజ , రిలయన్స్ ఫౌండేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రకాష్, రిలయన్స్ ప్రతినిధి అమీర్ మరియు ,పాడి రైతులు, జీవాల సంరక్షకులుతదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న అర్బన్ సిఐ



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు ఎపిటిడబ్ల్యూఆర్ స్(ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల)బాలురు పాఠశాలను మైదుకూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి సందర్శించారు. విద్యార్థులకు నైతిక విలువలను వివరించారు. ఆ సందర్భంలో పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడగగా, పాఠశాల ప్రిన్సిపాల్ గారు దోమల బెడద ఎక్కువగా ఉంది, మెష్ లు పాడైనవి అని వివరించడం జరిగింది. అందుకు స్పందించిన సి ఐ తమ సొంత ఖర్చులతో మానవతా దృక్పథంతో నూతన మెష్ లను ఏర్పాటు చేసి దాతృత్వము చాటుకున్నారు. వసతి గృహ విద్యార్థులకు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాఎపిటిడబ్ల్యూఆర్ స్(బాలురు) మైదుకూరు ప్రిన్సిపాల్ పి.రాజశేఖర్ సి.ఐ. రమణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## మార్కెట్ లో పార్కింగ్, గేట్ ఫీజుల పేరుతో జరుగుతున్న అక్రమ వసూళ్లపై విచారణ కోరిన బీజేపీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు తాత్కాలిక కూరగాయల మార్కెట్ లో మార్కెట్ లో పార్కింగ్, గేట్ ఫీజుల పేరుతో జరుగుతున్న అక్రమ వసూళ్లపై విచారణ జరపాలని భారతీయ జనతా పార్టీ కడప జిల్లా జనరల్ సెక్రటరీ కోనేటి ప్రదీప్ రెడ్డి, బీజేపీ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు పాలెం కిరణ్ కుమార్ కోరారు. ఈ విషయమై వారు సామాన్య ప్రజల ప్రయోజనం కోసం ప్రొద్దటూరు మార్కెట్ లో పార్కింగ్, గేట్ ఫీజుల పేరుతో జరుగుతున్న అక్రమ వసూళ్లు, ప్రజలపై వేధింపులపై తక్షణ విచారణ కోరుతూ మంగళవారం ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డికి పిర్యాదు లేఖను అందించారు. పిర్యాదు లేఖను స్వీకరించి వెంటనే మునిసిపల్ కమిషనర్‌కి ఫోన్ చేసి పరిష్కరించమని ఆదేశించారు. తదుపరి వెంటనే ప్రొద్దుటూరు మునిసిపల్ కమిషనర్ తో చర్చలు జరిపి వెంటనే గేట్ టికెట్ ను రద్దు చేసి, పార్కింగ్ టికెట్ ని మాత్రమే తీసుకునేలా హామీ ఇచ్చారు. మరియు పార్కింగ్ సదుపాయాలు, సెక్యూరిటీ విధానాలు, మరుగుదొడ్ల సమస్యను కూడా పరిష్కరిస్తామని వివరించార న్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కోశాధికారి సి.వి. జయలక్ష్మి, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ గురు ప్రసాద్, బీజేపీ రురల్ మండల అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, ప్రొద్దుటూరు అర్బన్ 2 మండల ప్రధాన కార్యదర్శి విక్రమ్, రాజుపాలెం మండలం అధ్యక్షుడు ముళ్ళ అస్మద్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ రవి, పాలెం గురు రాజేష్, వరం, చరణ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు అటవీ డివిజన్ పునరుద్ధరణకు విజ్ఞప్తి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు అటవీ డివిజన్‌ను మళ్లీ స్వతంత్ర డివిజన్‌గా ఏర్పాటు చేయాలని సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివా సులు రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఈ మేరకు ఆయన అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండేని కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రొద్దుటూరు అటవీ డివిజన్ 1965కి ముందే ఏర్పడిన పురాతన విభాగమని, ప్రస్తుతం కడప డివిజన్‌లో విలీనం కావడంతో పర్య వేక్షణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయ ని ఆయన వివరించారు. ఈ ప్రాంతంలో అటవీ భూముల ఆక్రమణలు ఎక్కువగా ఉన్నాయని, విలువైన ఎర్రచందనం అడవులు, పులుల నివాస ప్రాంతాలు, జీవ వైవిధ్యం సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. అలాగే మూడు వన్యప్రాణి అభయారణ్యాలు, జాతీయ ఉద్యానవనాలు కూడా ఈ పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ప్రొద్దుటూరు అటవీ డివిజన్‌ను స్వతంత్రంగా ఏర్పాటు చేస్తే అటవీ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, అక్రమ కార్యకలాపాల నియంత్రణ మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. ఈ విజ్ఞప్తికి ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే సానుకూలంగా స్పందించి, అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి సత్కారం



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మైదు కూరు నియోజవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూర్ భాషా దూదేకుల సంఘం అధ్యక్షులుగా దుర్గం శివ నాగేంద్ర ను ఎంపిక చేసినందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ చైర్మన్, మైదు కూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామి రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఆయన రఘురామిరెడ్డి స్వగృహంలో మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా రఘురామిరెడ్డిని శివ నాగేంద్ర మొక్క ను అందజేసి, శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా రఘురామిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసీపీ పార్టీని బలోపేతం చేయాలని ఆయన కోరారు. రాబోయే ఎన్నికల్లో మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గెలుపు ధ్యేయంగా పెట్టుకుని ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా పనిచేయాలని ఆయన సూచించారు.

## ఏఐటియూసి కొత్త కమిటీ ఏర్పాటు

**జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఏఐటియూసి పులివెందుల ప్రాంతీయం కొత్త కమిటీని ఏర్పాటు చేసినట్లు ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డి వెల్లడించారు. మంగళవారం స్థానిక ఆ యూనియన్ కార్యాలయంలో కొత్త కమిటీ సభ్యులను ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 41 మంది ప్రాంతీయ సమితి సభ్యులు, 14 మంది ప్రాంతీయ కార్యవర్గ సభ్యులను ఎన్నిక కావడం జరిగిందన్నారు. అలాగే ప్రాంతీయ అధ్యక్షునిగా బల్లారపు రామాంజనేయులు, కార్యదర్శిగా కొత్తకాల్వ బ్రహ్మం, కోశాధికారి మల్లేష్ లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. కొత్త కమిటీ ఏర్పాటు ద్వారా ప్రాంతీయ సమస్యలపై, తదితర అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసేందుకు శ్రమించాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఎన్నికైనా కొత్త కమిటీ సభ్యులను అభినందించారు.

## శిథిలావస్థలో పాత ప్రభుత్వ ఆసుపత్రి



**పులివెందుల,మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకుంటుంది. పులివెందుల ప్రాంతంలోని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పుడు 50 పడకల ఆసుపత్రిని నిర్మించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని లక్ష్యంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయన హయాంలో 500 కోట్లతో నూతన మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేశారు. పాత ప్రభుత్వ ఆసుపత్రి నుంచి వైద్య సేవలను అక్కడికి మార్చారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాత ప్రభుత్వ ఆసుపత్రిని పట్టించు కోకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంటుంది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి పాత ప్రభుత్వ ఆసుపత్రిని వినియోగం లోకి తీసుకువచ్చి ఏదైనా ప్రభుత్వ కార్యాలయాలను అందుబాటులో ఉంచే విధంగా ప్రభుత్వ ఆస్పత్రిని వినియోగంలోకి తీసుకురావాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. పాత ప్రభుత్వ ఆసుపత్రి నిర్మానుష్యంగా ఉండడంతో పిచ్చి మొక్కలు పెరిగి విష పురుగులు సంచరిస్తున్నాయి.

## మూడేళ్ళు పూర్తి చేసుకున్న యువగళంపాదయాత్ర.. మైనార్టీ నాయకులు మోదీన్ భాష



పీలేరు మేజర్ న్యూస్ : యువగళం పాదయాత్ర రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయి అని తెలుగు జాతిని కాపాడటానికి చేసిన పాదయాత్ర మూడేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా పీలేరు మండలం మైనారిటీ ఉపాధ్యక్షుడు షేక్ మోదిన్ భాష శుభాకాంక్షలు తెలుపుతూ బడుగు బలహీనులు పేదలు మహిళలు యువకులు రైతులు వారి కష్టాలను కన్నీళ్లు తెలుసుకుంటూ 226 రోజులు మూడువేల132 కిలోమీటర్లు 97 నియోజకవర్గాలు 2094 గ్రామాలు 1.5 కోట్ల మంది గుండె తలుపులను తడుతూ ఆనాడు నారా లోకేష్ యువగళం సాగిందని గుర్తు చేశారు కూటమి అధికారంలోకి రావడానికి యువగళం గేమ్ చెంజర్ గా పని చేసిందని ఆయన అన్నారు . వైసీపీ అరాచక పాలననూ యువగళం అంత మోదించిందన్నారు.

## ఉచితంగా 20 మందికి కంటి అద్దాలు పంపిణీ



కేవి పల్లి మేజర్ న్యూస్ : 37 వ అంతర్జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఈరోజు స్థానిక ఆర్టీవో ఆఫీస్ నందు పీలేరు పరిసర ప్రాంత వాసులకు కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం మెరుగైన చూపు కోసం కళ్ళ అద్దాలు పంపిణీ చేశారు .గతవారం లైన్స్ క్లబ్ మరియు రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్ అయిన షి సంస్థ వారు పాల్గొని లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది ఎంపికైన వారందరికీ మంగళవారం స్థానిక మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ టి విజయ్ కుమారి తన సొంత ఖర్చులతో 10 మందికి కంటి అద్దాలు, లైన్స్ క్లబ్ తరఫున 10మందికి మొత్తం 20 మందికి కంటి అద్దాలు సమకూర్చడం జరిగింది. ఈ కార్యక్రమం నందు రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్ షీ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి వి ఎస్ లక్ష్మి మరియు న్యాయ సలహాదారు డాక్టర్ రాయల సుధాకర్ రాయలు అలాగే కార్యాలయ సిబ్బంది రవి ,పృథ్వి ,భాష మరియు ప్రజలు పాల్గొన్నారు. సహృదయంతో లబ్ధిదారులకు కంటి అద్దాలు సమకూర్చినందుకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టి.విజయ్ కుమారి ని మరియు పీలేరు లైన్స్ క్లబ్ వారిని అందరూ ప్రశంసించారు.

## వ్యాసరచన,రంగోళి పోటీల విజేతలకు బహుమతి ప్రదానం



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విశ్రాంత డీజీపీ ఈ.రాధాకృష్ణ ఐపీఎస్ నేతృత్వంలో నిర్వహింపబడుతున్న బ్రిడ్జి ఇండియా సొసైటీ ఆధ్వర్యంలో మదనపల్లి విశిష్టత అనే అంశంపై వ్యాసరచన పోటీలు,రంగోళి పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ పోటీలలో విజేతలైన విద్యార్థులకు మొదటి బహుమతి రూ.1,500,రెండవ బహుమతి రూ.1,000,మూడవ బహుమతి రూ.500,15 కన్సలేషన్ బహుమతులను అందించారు.బ్రిడ్జి ఇండియా సొసైటీ గత ఒక సంవత్సరం కాలంగా విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించే దిశలో భాగంగా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సుబ్బారెడ్డి,బ్రిడ్జి ఇండియా సొసైటీ ప్రధాన కార్యదర్శి ముని వెంకటప్ప,ఉప కార్యదర్శి ఎర్రయ్య,సభ్యులు సహదేవ,ఎల్ఐసీ రామలింగప్ప, బీసీ రెడ్డి, ఎం.రామచంద్రన్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలి

### - రాజకీయాలలో హుందాతనం ఎంతో అవసరం - తెలుగుదేశం సీనియర్ నేత ఆర్.జె.వెంకటేష్ హితవు



మదనపల్లె,మేజర్ న్యూస్ : వైసీపీ నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలని,రాజకీయాలలో హుందాతనం ఎంతో అవసరమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.మంగళవారం పట్టణంలోని నిమ్మనపల్లె సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ఇటీవల మదనపల్లె పట్టణానికి చెందిన కొందరు వైఎస్సార్సీపీ నాయకులు టిడిపి నాయకులు,ఎమ్మెల్యే షాజహాన్ బాషాపైన అనవసర వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు.ముఖ్యంగా సుదీర్ఘంగా రాజకీయాలలో అనుభవం కలిగిన మాజీ ఛైర్ పర్సన్ షమీం అస్లాం ఎమ్మెల్యే జనరల్ ఫండ్ 40 కోట్లు ఏమిటి 400 కోట్లు తీసుకొస్తాననే వ్యాఖ్యలపై హేళనగా మాట్లాడడం సబబు కాదన్నారు.తాము కౌన్సిల్లో ఆమోదించిన పనులకు ఎమ్మెల్యే టెంకాయలు కొట్టి,భూమి పూజలు చేస్తున్నారనే ఆరోపణలను ఆయన తిప్పి కొట్టారు.వాస్తవానికి మున్సిపల్ కౌన్సిల్ కి ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియల్ సభ్యులుగా వ్యవహరిస్తారని అందులో భాగంగా ఆయన అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనవచ్చునని వివరణ ఇచ్చారు.అంతేకాకుండా ప్రోటోకాల్ నిబంధన పాటించడం లేదని గగ్గోలు పెడుతున్నారని,ప్రోటోకాల్ అంశం పూర్తిగా కమిషనర్ పరిధిలో ఉంటుందన్నారు.ఏ వార్డులో కార్యక్రమం నిర్వహిస్తున్నారో ఆ వార్డు కౌన్సిలరుకి సమాచారం ఇవ్వాల్సింది కమిషనర్ మాత్రమేనని,ఈ విషయాన్ని వారు గుర్తించుకోవాలన్నారు.ప్రోటోకాల్ నిబంధనను ఎమ్మెల్యే షాజహాన్ బాషా కచ్చితంగా పాటిస్తారని,గతంలో తన భార్య సర్పంచిగా ఉన్న సమయంలో ఆయన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నారని మా పంచాయతీ పరిధిలోని హరిజనవాడ అనుకోకుండా కార్యక్రమం ఏర్పాటు చేయడంతో తాము 45 నిమిషాలు ఆలస్యంగా వెళ్లినప్పటికీ ఆయన వేచిఉన్నారని,ఇదే ఆయన ప్రోటోకాల్ నిబంధనపై ఎంత స్పష్టంగా ఉంటారో అర్థం అవుతుందన్నారు.అదేవిధంగా ఉన్న బడ్జెట్లో చక్కగా అభివృద్ధి పనులు చేస్తూ ఎమ్మెల్యే ముందుకు సాగుతున్నారన్నారు.మదనపల్లి మద్రాస్ రాష్ట్రంలో భాగంగా ఉన్నప్పుడు ఒక చిన్న పంచాయతీగా ఉండేదని తదానంతరం విస్తరించి మున్సిపాలిటీగా ఆవిర్భవించిందని అదే సమయంలో మదనపల్లి పట్టణానికి సమీపంలో ఉన్న అంకిశెట్టిపల్లి,కొత్తపల్లి,కొత్తిండ్లు,కోళ్లబైలు పంచాయతీలు భౌగోళికంగా దగ్గరయ్యాయన్నారు.మున్సిపాలిటీ పరిధి పెరగడంతో మౌలిక సదుపాయాల కల్పనకు కొంత వెనుకబడిన మాట వాస్తవమేనని,అయినప్పటికీ కాంట్రాక్టర్ల ద్వారా ఉన్న నిధులతోనే మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు.గత వైసిపి పాలనలో ఏవైనా పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు వచ్చే పరిస్థితి లేదని,బిల్లులు సకాలంలో మంజూరైన దాఖలాలు లేవన్నారు.ఇక షమీం అస్లాం మాట్లాడుతూ అన్ని చేతులు,ఇన్ని చేతుల అని చెబుతున్నారని వారి నాయకుడు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజకీయాల్లో ఉన్నారని,ఆయన సోదరుడు స్వర్గీయ భాస్కర్ రెడ్డి,ఆయన తనయుడు ఎంపీ మిథున్ రెడ్డి,ఆయన మరో సోదరుడు ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ఇన్ని చేతులు మీ వైపు ఉన్నప్పుడు ఎమ్మెల్యే జహాపై విమర్శలు చేయడం ఎందుకని ఆయన ప్రశ్నించారు.మరో వైసీపీ నాయకుడు రఫీక్ అహమ్మద్ మాట్లాడుతూ మేము గుండ్లూరు వారమని చెబుతున్నారని పెన్షన్లు ఎన్ని ఇస్తున్నారని ఎక్కడ ఇస్తున్నారని ప్రశ్నిస్తున్నారన్నారు.కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తోందని ప్రతి వార్డులో బాధ్యతగా పెన్షన్లు,సంక్షేమ పథకాలను కూటమి నాయకులు అందజేస్తున్నారన్నారు.సూపర్ సిక్స్ పథకాలతో మైనార్టీలకు ఎంతో మేలు చేకూరుతోందన్నారు.తల్లికి వందనం ద్వారా ప్రతి ఇంట్లో కనీసం ఐదారుగురికి లబ్ది ఉందనే విషయాన్ని గమనించాలన్నారు.ఇప్పటికైనా వైసీపీ నాయకులు వాస్తవాలు గ్రహించి మాట్లాడాలని,అనవసరపు ఆరోపణలు మాని మదనపల్లి జిల్లా అభివృద్ధికి సహకరించి ప్రశాంతమైన వాతావరణానికి బాటలు వేయాలని హితవు పలికారు.అనంతరం నిమ్మనపల్లి మండల తెలుగు యువత అధ్యక్షులుగా నియమితులైన బి.శివకృష్ణను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు పనిచేసే శివకృష్ణ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లె మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు ఉదయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి గణపతి,కార్యదర్శి వేణుగోపాల్,ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ బద్దెల రాజన్న,గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున,ఉపాధ్యక్షుడు గోపాల్, రామచంద్ర నాయుడు,ఒట్టికొండ రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో సర్వతోముఖాభివృద్ధి దిశగా ఏపీ

### - బీజేపీ నాయకుడు,టిటిడి బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి వెల్లడి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కుంటుబడిందని,కూటమి పాలనలో ఏపీ సర్వతోముఖాభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని బీజేపీ సీనియర్ నాయకుడు,టిటిడి బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం పట్టణంలోని సొసైటీ కాలనీ,స్థానిక బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఈ సందర్భంగా మంగళవారం భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజల కష్టాలను పట్టించుకోకుండా కేవలం తన ప్యాలెస్?కే పరిమితమయ్యారని విమర్శించారు.కేవలం 10 కిలోమీటర్ల దూరం కూడా హెలికాప్టర్?ను వాడుతున్నారంటే ఆయనను ప్రజలు కలవడానికి ఎంతగా భయపడుతున్నారో అర్థమవుతోందని ఎద్దేవా చేశారు.గత ఐదేళ్ల పాలనలో లిక్కర్,ల్యాండ్ మరియు ఇతర రంగాల్లో భారీగా అవినీతి,కుంభకోణాలు జరిగాయని ఆరోపించారు.రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని,అభివృద్ధి కేవలం కూటమితోనే సాధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.తాము అధికారంలోకి రాగానే రాష్ట్రవ్యాప్తంగా 5000 దేవాలయాలను పునర్నిర్మిస్తున్నామని,టీటీడీ ఆధ్వర్యంలో అన్ని ప్రధాన ఆలయాల్లో అన్నప్రసాద వితరణ చేస్తామని హామీ ఇచ్చారు.మదనపల్లి నియోజకవర్గంలో కూడా ఎటువంటి అభివృద్ధి జరగలేదని,స్థానిక నాయకులు కేవలం తమ సొంత లాభాల కోసమే పనిచేశారని ఆయన మండిపడ్డారు.ఏపీ అభివృద్ధికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందన్నారు.వికసిత్ భారత్ – వికసిత్ ఆంధ్రప్రదేశ్ సాధనే భారతీయ జనతా పార్టీ సంకల్పమన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేత చల్లపల్లి నరసింహారెడ్డి,అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శులు పులి రెడ్డి నరేంద్ర కుమార్ రెడ్డి,ఎల్లంపల్లి ప్రశాంత్,ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి ఆనంద్,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓసూరి కిరణ్ కుమార్,దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి నిమ్మనపల్లి పురుషోత్తం,జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల కృష్ణమూర్తి,రామ్మోహన్ మండల అధ్యక్షులు తరిగొండ వెంకటరమణారెడ్డి,మఠం కిరణ్,పూల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బద్వేలు లో పని దినాలు తగ్గించాలంటూ స్టేట్ బ్యాంకు ఉద్యోగులు ధర్నా..!

### ఐదు రోజులే విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలి..

### బ్యాంకు ఉద్యోగులు ఒకరోజు నిరవధిక సమ్మె..




బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ పట్టణంలోని స్థానిక స్టేట్ బ్యాంకు లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు వారానికి 5 రోజుల బ్యాంకులో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంగళవారం ప్రభుత్వ రంగ బ్యాంకుల సిబ్బంది ఒక్క రోజు సమ్మెకు దిగారు. ఇప్పటికే వరుసగా 3రోజుల పాటు బ్యాంకులకు సెలవుదినాలు కావడంతో ఆయా బ్యాంక్ లకు చెందిన ఖాతాదారులు ఇక్కట్లకు గురయ్యారు.వారానికి ఐదు రోజుల పనిదినాలు డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యుఎఫ్ బియు ) సమ్మెకు పిలుపునిచ్చింది. దీంతో మంగళవారం స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద వివిధ ప్రభుత్వ రంగ సంస్థల బ్యాంకుల సిబ్బంది ఒక్క రోజు పాటు నిరసన దీక్షకు దిగారు.రెండవ శనివారం, ఆదివారం, సోమవారం గణతంత్ర దినోత్సవం కావడంతో ఇప్పటికే మూడు రోజులపాటు బ్యాంకులు మూతపడగా మంగళవారం సమ్మె కారణంగా వరుసగా నాల్గవ రోజు కూడా బ్రాంచ్ సేవలు అందు బాటులో లేకపోవడముతో ఖాతాదారులు ఇక్కట్లకు గురయ్యారు. కాగా ప్రయివేట్ రంగ సంస్థల బ్యాంకులు యధావిధిగా పనిచేశాయి. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతు ప్రతి నెల మొదటి, మూడు, ఐదో శనివారాలు బ్యాంకులు పనిచేస్తున్నాయని ఇకపై అన్ని శనివారాలను సెలవు దినాలుగా ప్రకటించాలన్నది ఉద్యోగ సంఘాల ప్రధాన డిమాండ్ అన్నారు . ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్?తో ఒప్పందం కుదిరినా, ప్రభుత్వం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడక పోవడం విచారకరమన్నారు.

## కడప జిల్లా కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న పాడి రైతు నాగం నరసింహారెడ్డి



సిద్ధవటం మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ గారి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామానికి చెందిన యువరైతు నాగం నరసింహారెడ్డి ఉత్తమ పాడి రైతుగా ఎంపిక అవ్వడం జరిగిందన్నారు కడప జిల్లా స్థాయిలో పాడి రైతు విభాగంలో భాగంగా జిల్లా స్థాయిలో ఎంపికై కడప జిల్లా కలెక్టర్ చే ప్రశంసాపత్రం అందుకోవడం జరిగిందని వారు తెలిపారు, వారు మాట్లాడుతూ ఉత్తమ పాడి రైతుగా నన్ను ఎంపిక చేసిన అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

## సామాన్య కార్యకర్తను గుర్తించే పార్టీ భారతీయ జనతా పార్టీ



పీలేరు మేజర్ న్యూస్: ఈరోజు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు శ్రీ భాను ప్రకాష్ రెడ్డి గారు ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా నిమ్మనపల్లి పురుషోత్తం దుశ్శాలతో సత్కరించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రతి సామాన్య కార్యకర్తను గుర్తిస్తుంది అనేదానికి ప్రత్యక్ష నిదర్శనమై ఈరోజు భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా కార్యదర్శిగా పురుషోత్తం నియామకమని వారు చేసిన నిబద్ధత నిజాయితీ పార్టీ పట్ల వారి విధానాలే ఈరోజు మారుమూల ప్రాంతంలోని దళిత సామాజిక వర్గానికి చెందినటువంటి వ్యక్తికి రాష్ట్రస్థాయిలో భారతీయ జనతా పార్టీ బాధ్యత కల్పించడం అని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొంది పార్టీ కోసం పార్టీ ఎదుగుదలకు తమ వంతు కృషి చేయాలని ప్రతి కార్యకర్త పార్టీయే ప్రధానంగా పనిచేసే పార్టీ ఎదుగుదలకు పాటుపడాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి గారు పులి నరేంద్ర కుమార్ రెడ్డి గారు ఎల్లంపల్లి ప్రశాంత్ గారు డాక్టర్ అజ్మతుల్లా ఖాన్ గారు పలువురు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## ప్రమాదాలకు నిలయంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ : ఎర్రగుంట్ల నాలుగు రోడ్ల కూడలి నుండి ప్రారంభమయ్యే రైల్వే ఓవర్ బ్రిడ్జి మరమ్మత్తు పనులకు నోచుకోక ప్రమాదాలకు నిలయంగా మారిందని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బ్రిడ్జిపై నిత్యం వందలాది వాహనాలు ప్రొద్దుటూరు వైపు వెళ్తుంటాయి స్థానికులు కూడా రైల్వే లైన్ కు అటువైపు వెళ్ళేందుకు అటువైపు వారు ఇటువైపు వచ్చేందుకు బ్రిడ్జి మార్గమే శరణ్యం. అయితే బ్రిడ్జిపై రోడ్డు గుంతల మయంగా మారిన సంబంధిత శాఖ అధికారులు స్పందించరు. వంతెన పై పాదాచారులు నడిచేందుకు వీలుగా ఏర్పాటైన పుట్ పాత్ దెబ్బతింది. అలాంటి చోట్ల మరమత్తు పనులపై దృష్టి సారించరు. వంతెనకు ఇరువైపులా రక్షణ కోసం నిర్మించిన ప్రహరీ పలుచోట్ల దెబ్బతింది. అయినా ఏ అధికారి స్పందించడం లేదు. వంతెనపై వీధి దీపాల సౌకర్యం లేకపోవడంతో రాత్రి సమయాల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా భారీ వాహనాల కారణంగా ద్విచక్ర వాహనదారులు పాదాచారులు ఇబ్బంది పడుతున్నారు. పురపాలిక యంత్రాంగం వంతెనపై వీధి దీపాల అమరికకు చొరవ చూపడం లేదన్న విమర్శలు ఉన్నాయి. చీకట్లోనే తాము బ్రిడ్జిపై నడవాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో దెబ్బతినే పరిస్థితి నెలకొంది . వంతెనకు ఇరువైపులా ఏపుగా మొక్కలు పెరుగుతున్నాయి. మొక్కలను ప్రారంభంలోనే తొలగించే చర్యలు చేపట్టకపోవడంతో వేర్లు బలంగా వంతెనలోకి చొచ్చుకుపోతున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం వంతెన పై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఎలక్ట్రీషియన్స్ సంక్షేమానికి ప్రభుత్వం సహకారం అందించాలి

### - అసోసియేషన్ అధ్యక్షుడు ముని కుమార్



వేంపల్లె మేజర్ న్యూస్: ప్రభుత్వానికి సంబంధించిన వివిధ రకాల ఎలక్ట్రికల్ విభాగాల్లో ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ల సేవలను సద్వినియోగం చేసుకోని ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం సహకారం అందించాలని వేంపల్లె ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ల అసోసియేషన్ అధ్యక్షుడు వై.మునికుమార్ కోరారు. మంగళవారం ఎలక్ట్రీకల్ దినోత్సవంపై జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎలక్ట్రీషియన్లకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పని చేసే సందర్భాల్లో గాయపడిన కార్మికులకు భరోసానిచ్చే విధంగా ఆర్థిక సాయం అందజేయాని, ప్రభుత్వ పరంగా తమకు గుర్తింపు కార్డులను జారీ చేయాలని విన్నవించారు. అలాగే బ్యాంక్ ల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేసి, ఉపాధిని కల్పించాలన్నారు. అలాగే తమ సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని, కార్మికులంతా ఐక్యతతో కలిసి మెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా సీనియర్ ఎలక్ట్రీషియన్లు జిలాన్, అబ్దుల్ హకీం లను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వోదయలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



మదనపల్లె,మేజర్న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలోని యన్వీఆర్ లే అవుట్లో ఉన్న సర్వోదయ మద్యం,మత్తు,పునరావాస కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు గణంగా నిర్వహించారు.కేంద్రం ఆవరణంలో అధ్యక్షుడు ఆదినారాయణ రెడ్డి తన సిబ్బందితో కలసి జెండా ఎగిరేసి వందనం చేశారు.అనంతరం అద్యక్షుడు ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మత్తుకు బానిసలైన వారికి సర్వోదయ కేంద్రంలో ఉచితంగా రెండు నెలలపాటు చికిత్స అందిస్తారని తెలిపారు.ఉచితంగా వసతి,భోజనము,మందులు అందిస్తామన్నారు.ఈ దేశానికి భవిష్యత్తు యువతీ యువకులు,వారు మత్తుకు బానిసలు కాకుండా వారికి సలహాలు,సూచనలు అందించి దేశానికి ఆరోగ్యవంతమైన యువతీ,యువకులను అందించడమే సంస్థ లక్ష్యమని అధ్యక్షుడు తెలిపారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం



పులివెందుల మేజర్ న్యూస్: గణతంత్ర దినోత్సవాల్లో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎన్నికైనందుకు కిరణ్ కుమార్ గణతంత్ర దినోత్సవం రోజు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత అయిన కిరణ్ కుమార్ ను పులివెందుల పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం ముందు ఎంఈఓ చంద్రశేఖర రావు ఎంఈఓ 2 రామానాయుడులు శాలువాక పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం ఉపాధ్యాయులుగా సేవలందించిన ఉపాధ్యాయులకు గణతంత్ర దినోత్సవం రోజున కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేశారు అందులో భాగంగా అవార్డు అందుకున్న కిరణ్ కుమార్ ను ఘనంగా శాలువా తో సన్మానించడం జరిగిందన్నారు ప్రతి ఒక ఉపాధ్యాయుడు కూడా ఉత్తమ విద్యా బోధనలను బోధించి అవార్డు గ్రహితులుగా పేరు సాధించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్దిరాజు ప్రసాదు ఓబులేసు సావిత్రి ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## రాజకీయాల కోసం వెంకటేశ్వర స్వామిని వాడుకున్నది ఎవరు?

### మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి సూటి ప్రశ్న!



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో మాట్లాడుతూ ఎవరైనా వెంకటేశ్వర స్వామికి అపచారం తలపెట్టితే వచ్చే జన్మలో కాదు ఈ జన్మలోనే పనిష్మెంట్ ఇస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డులో పంది కొవ్వు. జంతువుల కొవ్వు. చాప నూనె. అపవిత్రంగా వెంకటేశ్వర స్వామి ప్రసాదంలో గత ప్రభుత్వాల్లో వాడారని. ఇలాంటి దుర్మార్గులను ఏమి చేయాలో ఆవేదన కలుగుతుందని మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. రాజకీయం కోసం వెంకటేశ్వర స్వామిని వాడుకోవడం భావ్యం కాదని తెలిపారు. ప్రస్తుతం సిబిఐ చార్జ్ షీట్ లో జంతువుల కొవ్వు కానీ, చేపల నూనె కానీ కలవలేదని సుప్రీంకోర్టు రిపోర్ట్ ఇవ్వడం, దీనికి సుప్రీంకోర్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై సీరియస్ కావడం జరిగింది అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో రాజ్యాంగబద్ధంగా ఉండి బాధ్యతాయుతంగా మాట్లాడకుండా ఇలా విమర్శించడం సరికాదని, సుప్రీం కోర్టు కూటమి ప్రభుత్వాన్ని నిలదీసింది అన్నారు. ఈ ప్రభుత్వంలో ఈ.వో. ఐఏఎస్ అధికారి కూడా లడ్డులో కల్తీ నెయ్యి కలవలేదని వెనక్కి పంపామని చెప్పడం జరిగింది. ఇప్పుడు నీచ రాజకీయాల కోసం ఎవరు అబద్ధపు ప్రచారం చేశారు. ఇప్పుడు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఎవరికి బుద్ధి చెబుతారో త్వరలోనే తెలుస్తుంది. ఇప్పుడు ప్రజలందరూ సోషల్ మీడియా ద్వారా వాస్తవ విషయాలను తెలుసుకోవడం జరిగిందని . అప్పుడు మాట్లాడిన ఎల్లో మీడియా, పత్రికలు,నాయకులు ఇప్పుడు ఎవరు నోరు మెదపడం లేదని నాగార్జున రెడ్డి అన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నతస్థానం లభిస్తుంది..!

### విద్యార్థులు కృషి, పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఎంఈవో డి.ప్రమీల



బద్వేల్ మేజర్ న్యూస్ : ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత స్థానం లభిస్తుందని బద్వేలు మండల ఎంఈఓ డి.ప్రమీల పేర్కొన్నారు. మంగళవారం బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఎంఈఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదువుపై దృష్టి పెట్టాలని, చదువుతోనే ఏదైనా సాధించవచ్చుని, మనిషి మనుగడకు చదువు, సంస్కారం ఎంతో అవసరమని సూచించారు. మార్చి మాసంలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతాయని విద్యార్థులు చదవడం, రాయడంపై దృష్టి పెట్టాలన్నారు. ఒక సైనికుడికి ఆయుధం ఎంత అవసరమో ప్రతి విద్యార్థికి పరీక్షల కొరకు అభ్యసన అనేది అంతే అవసరం అని, అభ్యసన ద్వారానే ఆయుధం అనే జ్ఞానం, శక్తిని సంపాదిస్తారని, అభ్యసన ద్వారానే మానసిక దృఢత్వం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. తద్వారానే విజయం సునాయసమవుతుందని పేర్కొన్నారు. చిన్నకేశంపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.పెంచలయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొవాలని, అందుకు తగ్గట్టుగానే తన ఆలోచన, తపన ఉండాలన్నారు. చదివింది చదవాల్సింది మాత్రమే గుర్తుకు రావాలని, అర్థం కాని అంశాలను గురువులతో లేదా తన తోటి మిత్రులతో అడిగి తెలుసుకొని అర్థమయ్యేంత వరకు పట్టు వదలని విక్రమార్కుడిలా తన ముందున్న లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు, చిన్నకేశంపల్లె ఉన్నత పాఠశాల పూర్వ తెలుగు ఉపాధ్యాయులు మాదన విజయ కుమార్ మాట్లాడుతూ ఈ సమయం విద్యార్థులకి అత్యంత విలువైన సమయమని, ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని పాఠ్యాంశాలను ప్రణాళికాబద్ధంగా చదువే లక్ష్యంగా పూర్తి సమయాన్ని కేటాయించుకోవాలన్నారు. ప్రస్తుతం పరీక్షల వరకు పక్కన పెట్టకపోతే సంవత్సరం మొత్తం కష్టపడ్డ శ్రమ వృధానే అవుతుందన్నారు. విద్యార్థులందరూ కష్టపడి ఇష్టంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు టి.వి.సుబ్బారావు, చిన్నకేశంపల్లె ఉపాధ్యాయులు రాజ్ కుమార్ రెడ్డి, కె.శివ ప్రసాద్, పి.సుబ్బరాయుడు, జి.రవీంద్రా రెడ్డి, ఎస్.గౌస్ బాషా, వై.రామ మోహన్, సి.వి.రమణయ్య, పీరాన్ సాహెబ్, అషరఫున్నీసా, ఎస్.శోభారాణి, సి.హెచ్.సాగర్, జి.అరుణ్ కుమార్, విద్యా కమిటీ చైర్మన్ రాజేశ్వరి, గ్రామ పెద్దలు జయరామి రెడ్డి, రామచంద్రా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి విద్యా సామాగ్రి పంపిణీ..!



బద్వేల్ మేజర్న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని బద్వేల్ మండలంలోనిచిన్నకేశంపల్లె పాఠశాలలో పూర్వపు తెలుగు ఉపాధ్యాయుడు మాదన విజయకుమార్ ఆ పాఠశాలలో నిర్వహించిన వీడ్కోలు సభలో 10వ తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేశారు. మాదన విజయకుమార్ చిన్నకేశంపల్లె ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తూ గత జూన్ మాసంలో జరిగిన బదిలీలలో మండల పరిధిలోని రాజుపాలెం ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధన కోసం విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రణాళికబద్ధంగా చదవాలని సూచించారు. ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు పాటిస్తూ ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలని పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదువుకునే విధంగా వారి తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలని, అప్పుడే విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకుంటూ పాఠశాలకు, గురువులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకువచ్చిన వారవుతారన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం తెలుగు ఉపాధ్యాయులు మాదన విజయ కుమార్ విద్యా సామాగ్రిని అందజేస్తూ విద్యార్థులకు స్ఫూర్తి నింపుతుండడం పట్ల వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంజి పెంచలయ్య అభినందించారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం : సీఐటీయూ



రాజంపేట మేజర్ న్యూస్: కార్మిక హక్కుల సాధన కోసం ఫిబ్రవరి 12వ తేదీన చేపట్టే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు చిట్వేలి రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో పాల్గొనేందుకు అనుమతి కోరుతూ రవికుమార్ మంగళవారం మునిసిపల్ కమిషనర్ లక్ష్మీనారాయణకు కార్మికులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం చేపట్టే ఈ దేశవ్యాప్త సమ్మెలో వివిధ రంగాలకు చెందిన కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్మిక వ్యతిరేక చట్టాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే విధంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు పి.వి రమణ, లక్ష్మీదేవి, ప్రసాద్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రొడ్డా లక్ష్మమ్మ వైకుంఠ సమారాధన

**- కుటుంబ సభ్యులు వెల్లడి**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని నీరుగట్టువారిపల్లికి చెందిన ఆర్.చంద్రారెడ్డి సతీమణి రొడ్డా లక్ష్మమ్మ ఈనెల 18వ తేదీన పరమావధించారు.ఈ నేపథ్యంలో ఆమె వైకుంఠ సమారాధన నేడు అనగా బుధవారం నిర్వహిస్తున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ మంచికి మారుపేరుగా నిలిచిన లక్ష్మమ్మ మానుండి దూరమైనప్పటికీ ఆమె జ్ఞాపకాలు మాతో చిరస్థాయిగా ఉంటాయన్నారు.కావున బుధవారం కదిరి రోడ్డు,నీరుగట్టువారిపల్లి,చంద్రారెడ్డి బిల్డింగ్స్ మా స్వగృహం నందు ఉత్తరక్రియలు (పెద్దకర్మ) నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బంధువులు,మిత్రులు,శ్రేయోభిలాషులు ఇదే మా ఆహ్వానంగా భావించి కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతున్నట్లు వారు తెలిపారు.

# 39 కోట్ల డ్రైనేజీ నిర్మాణ లకు సంబంధించి డిపిఆర్ లో పేదల కాలనీలు ఎందుకు చేర్చలేదు..!

**సమాధానం చెప్పాలి అని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ డిమాండ్ - పేదల కాలనీల పట్ల నిర్లక్ష్యం చూపితే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం- జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ యస్. చంద్రశేఖర్ హెచ్చరిక..**




బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ కోసం మంజూరైన 39 కోట్ల నిధుల డి పి ఆర్ లో పేదల కాలనీలను చేర్చకపోవడం దుర్మార్గమని, ఇది పేదల పట్ల అధికారులు చూపుతున్న వివక్షతకు నిదర్శనమని తక్షణమే పేదల కాలనీలను డిపిఆర్ లో చేర్చకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ హెచ్చరించారు. మంగళవారం ఉదయం స్థానిక భగత్ సింగ్ నగర్ లోని పార్టీ కార్యాలయం నందు జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య గారి అధ్యక్షతన జరిగిన శాఖ కార్యదర్శిల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, బద్వేల్ పట్టణానికి డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం 39 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని గొప్పలు చెబుతూ ఆ విషయాన్ని ప్రజానీకానికి తెలియకుండా దాచిపెట్టి బడా బాబులు ఉన్న ప్రాంతాలలో డ్రైనేజీ నిర్మించడానికి దొడ్డిదారున డి పి ఆర్ రూపొందించి కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ మంజూరు కోసం పంపించడం దుర్మార్గమని ఇది పేదల పట్ల వివక్షత చూపించడమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుండి అటు మార్తమ నగర్ నుండి ఇన్సాఫ్ నగర్ గౌరీ శంకర్ నగర్ జంగాల కాలనీ సుందరయ్య కాలనీ ఐలమ్మ కాలనీ రిక్షా కాలనీ లలో నివసిస్తున్న పేదలు నాటి నుండి నేటి వరకు ఇంటి పన్నులు చెల్లిస్తూ వర్షాకాలంలో డ్రైనేజీ వ్యవస్థ లేని కారణంగా నీరు నిల్వ ఉన్న అందులో దోమలు విషపురుగులు ఉండి వాటి ద్వారా విష జ్వరాలు అంటువ్యాధులు సోకుతున్న ఎప్పటికప్పుడు ఇంటి పన్నులు చెల్లిస్తూ ఉంటే, ఆ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి గల ప్రణాళికను ఈ 39 కోట్ల డిపిఆర్ లో చేర్చకపోవడం బాధాకరమని, మరియు పేద ప్రజానీకం పట్ల అధికారులకు ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తున్నదని, తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి పేదల కాలనీలను అక్కడ వారి ఇబ్బందులను గుర్తించి తక్షణమే డిపిఆర్ లో ఇటు మార్తము నగర్ నుండి అటు అయిలమ్మ కాలనీ వరకు డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కోసం ప్రణాళికను సిద్ధం చేసి డిపిఆర్ లో చేర్చాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ లెనినిస్ట్ లిబరేషన్ ఆధ్వర్యంలో పేద ప్రజలందరిని కూడతీసుకొని పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బండి అనిల్ శాఖా కార్యదర్శులు కర్రేటి బాబు, గలిజేర్ల రామరాజు, జయరామరాజు, గంటా మహబూబ్బాషా, తలారి చంద్రపాల్, చిలముకూరి నారాయణ, మందల విజయరావు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఐ శ్రీరాం బదిలీ ఆపాలి





ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్: నిజాయితీ గల పోలీస్ ఆఫీసర్ ప్రొద్దుటూరు వన్ టౌన్ సిఐ శ్రీరామ్ బదిలీని వెంటనే ఆపాలని ఏపీ ఎమ్మార్పీఎస్ (దాసరి సువర్ణ రాజు వర్గం) ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏ సుధాకర్ మాదిగ డిమాండ్ చేశారు. నిజాయితీ గల పోలీస్ ఆఫీసర్ శ్రీరాం ప్రొద్దుటూరు ప్రజలే కాకుండా అతను ఎక్కడ ఉద్యోగం చేసినా కూడా అతనికి ప్రజా మద్దతు ఎక్కువ ఉందని, ప్రజా మద్దతు ఉన్నటువంటి ఆఫీసర్ ను చట్టపరంగా వారు ఎన్ని రోజులు అక్కడ ఉద్యోగం చేయాలనుకుంటే అన్ని రోజులు ఉంచాలా రాజకీయ ఒత్తిళ్లతో గ్యాంబ్లెర్స్ మరియు కొన్ని అసాంఘిక కార్యక్రమాలు చేసేవారి మాటలు విని రాజకీయ నాయకులు పై స్థాయి నుండి ఒత్తిడి తెచ్చి బదిలీ చేయించడం సబబు కాదని తెలిపారు. ప్రొద్దుటూరు ప్రజల అభిప్రాయం మేరకు మేము కూడా బదిలీ ఆపాలి అని అభిప్రాయపడుతున్నామని తెలిపారు. ప్రొద్దుటూరు వన్ టౌన్ పరిధిలో ఎక్కడే గాని శ్రీరామ్ వచ్చిన 40 రోజులులలో క్రైమ్ రేటు తగ్గిందని పోలీసు వర్గాల సమాచారమే చెప్తుందని అటువంటిప్పుడు అటువంటి ఆఫీసర్ ను కొనసాగిస్తే ప్రజలకు మేలు జరుగుతుందని, ప్రజా ప్రతినిధులు కూడా మంచి పేరు వస్తది అని చెప్పేసి మేము తెలియజేస్తూ ఈ బదిలీ ఆపాలని డిమాండ్ చేశారు.

# డాక్టర్. కుర్రా మణినీ సన్మానిస్తున్న బార్ సభ్యులు



నందలూరు మేజర్ న్యూస్: మానవసేవే మాధవ సేవ అధ్వర్యంలో మన నందలూరు కి గర్వకారణమైన బిరుదు రావడం శుభ సూచకం ఎన్నో సేవా కార్యక్రమాలు గమనించి చానియాఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు కుర్రామణి యాదవ్ కు డాక్టర్ ఇవ్వడం అభినందనం . ప్రతి ఒక్కరికి ఫోన్ చేసిన వెంటనే చిరునవ్వుతో సమాధానం ఇస్తూ ఉడుదుడుకులు తట్టుకొని సేవా కార్యక్రమాలు సాగిస్తున్నారు అని బార్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి నరసింహులు, ఉపాధ్యక్షులు మహమ్మొద్ షేక్ , సెక్రటరీ సుబ్బరామయ్య, మరియు ఆనంద్ , రవికుమార్ సవ దర్శిని మనోహర్ రెడ్డి జస్వంత్ ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు గురించి మాట్లాడ్డం జరిగినది ఈ కార్యక్రమంలో గురు ప్రసాద్ సర్పంచ్ మోడపోతుల రాము, రవిశంకర్ , గంధం గంగాధర్, సునీల్ రెడ్డి ఆనాల మధు గుండు సురేష్ ఉమ్మడిశెట్టి రమేష్ లు కలసి మంగళ వారం డాక్టర్ లయన్ కుర్రామణి యాదవ్ నుసన్మానించడం జరిగినది కుర్రమణి యాదవ్ మాట్లాడుతూ నాగిరెడ్డిపల్లి వినాయక స్వామి గుడి దగ్గర కూలింగ్ వాటర్ ఫ్రిడ్జ్ చలివేంద్ర ఏర్పాటు చేస్తారని చెప్పడం జరిగినది.

# యువగళం పాదయాత్ర యువతకు భరోసానిచ్చింది : టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్

నందలూరు మేజర్ న్యూస్: నారా లోకేష్ చేసిన యువగళం పాదయాత్ర యువతకు భరోసానిచ్చింది అని రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడానికి పాదయాత్ర కీలక పాత్ర పోషించింది అని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు నారా లోకేష్ యువగలం పాదయాత్ర మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నందలూరు లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో తనను తాను ప్రజానాయకుడిగా మలుచుకున్నారని అన్నారు. లోకేష్ గత ఐదేళ్లలో అనేక అగ్నిపరీక్షలు ఎదుర్కొన్నారని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు నేపథ్యంలో పార్టీని ఏకతాటిపైకి తెచ్చి నడిపించిన నారా లోకేష్ చేయనని అన్నారు. యువగళం పాదయాత్ర తో రాష్ట్రంలో ప్రజలకు ఒక నమ్మకం కలిగిందన్నారు. యువగళం ఒక నవ శకానికి నాంది పలికింది పేర్కొన్నారు యువగళం లో ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ ని పూర్తి మాట నిలబెట్టుకున్నారని కొనియాడారు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతూ రాష్ట్రంలో కొత్త పరిశ్రమలతో కొత్త ఉద్యోగాలతో రాష్ట్రం ఉందన్నారు. పార్టీని నడపగలిగే శక్తి సామర్థ్యం నారా లోకేష్ గారికి ఉంది నిరూపించారని అన్నారు ఈ



కార్యక్రమంలో టిడిపి మండల కో క్లస్టర్ ఇంచార్జ్ చుక్క యానాది, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బండారు రెడ్డి శేఖర్, ఐ టి డి పి నియోజకవర్గ కార్యదర్శి సాయిరాం చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విభజన హామీలపై పోరాడాలి

## ప్రత్యేకహోదా, అభివృద్ధి ప్యాకేజీ ఊసే లేదు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రానికి చెందిన లోక్?సభ, రాజ్యసభ సభ్యులు విభజన హామీలపై గళమెత్తి పోరాడాలని, వీటిని సాధించాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నైతృత్వంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏపి రాష్ట్రానికి ఐదేళ్ల పాటు ప్రత్యేక హోదా అమలు చేస్తామని ప్రకటన చేసినట్లు తెలిపారు. దీనికి కేంద్ర మంత్రి వర్గం తీర్మానం చేశారన్నారు. అయితే ప్రస్తుతం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 ఏళ్లు దాటిన వీటిని అమలు చేయలేదన్నారు. ప్రత్యేక హోదా రాష్ట్రానికి సంజీవిని అని, కేంద్ర పన్నుల్లో రాయితీలు లభించి, పెట్టుబడి దారులు పెట్టుబడి పెడతారన్నారు. దీంతో నిరుద్యోగ సమస్య నిర్మూలన అవుతుందన్నారు. ప్రత్యేక హోదా అమలై ఉండింటే నవ్యాంధ్ర స్వర్ణాంధ్ర అయి ఉండేదన్నారు. అలాగే రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు మిగిలిన హామీలపై నిర్మాణాత్మక వైఖరితో పటిష్టమైన వాదనలు వినిపించి సాధించాలని తులసిరెడ్డి, రాష్ట్ర ఎంపీలను సూచించారు. ఈ కార్యక్రమంలో డా.సుబ్రమణ్యం, ప్రసాద్ గౌడ్, సుబ్బారెడ్డి, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీదే

## డైరెక్టర్ కుమారస్వామిగుప్తా




**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రస్తుతకాలంలో కృత్రిమ మేధ (ఏఐ) సృష్టిస్తున్న సంచలనం ఓ వైపు నిలుస్తూ.. అలాంటిది ఏఐ కంటే ఎన్నోరెట్లు ఎక్కువ సమర్థతో పనిచేసే క్వాం టం కంప్యూటింగ్ మరింత సంచలన సృష్టించి భవిష్యత్ క్వాంటం టెక్నాలజీదే అవుతుందని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా వెల్లడించారు. మంగళ వారం క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ ఆధ్వర్యంలో రూపొందిన క్వాంటం క్యాలెండర్, న్యూస్ లెటర్ లను ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్వాంటం సైన్స్, టెక్నాలజీ రంగాల్లో ఇలాంటివి భవిష్యత్ లో మరిన్ని అవకాశాలు కల్పిస్తాయని, దీని కృషిని అభినందిస్తూ విద్యార్థులను ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ కోఆర్డినేటర్ డా.సుధాకర్, క్వాంటం టెక్నాలజీ కోఆర్డినేటర్ భాస్కరయ్య, పర్చేస్ డిపార్టుమెంట్ కోఆర్డినేటర్ మదన్, క్యాంపస్ మెయింటనెన్స్ కోఆర్డినేటర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# 5 రోజుల పని దినాల కోసం బ్యాంకు సిబ్బంది సమ్మె




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ వారి సమ్మె పిలుపు మేరకు మంగళవారం ప్రొద్దుటూరులోని బ్యాంకు ఉద్యోగులు జాతీయ సమ్మెకు పిలుపునిచ్చారు. 2012 ఆగస్టు నెలలో వారానికి ఐదు రోజుల పని దినాల వ్యవస్థని ఐఎంఎఫ్ వారిచే సిఫారసు చేయబడి ఐబిఏ చేత 2024 వ సంవత్సరంలో అంగీకరించబడిన ఐదు రోజుల పని దినాల వ్యవస్థని ఈరోజుటికి అమలు పరచని ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రొద్దుటూరులో బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు రాజేష్, సుధాకర్, ప్రవీణ్, పవన్, చైతన్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కడప నగరంలో అర్ధరాత్రి దారుణ ఘటన

## న్యాయం చేయాలని రోడ్డుపై బాధితుల ఆవేదన







**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప నగరం ఎర్రముక్కపల్లి లోని కంది పాలెం ఎస్సీ కాలనీలో సోమవారం అర్ధరాత్రి దారుణ ఘటన చోటుచేసుకుంది. నగరంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు శ్యామసుందర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి, తమ అనుచరులతో మూకుమ్మడిగా సోమవారం అర్ధ రాత్రి 12 గంటల ప్రాంతంలో నిద్రిస్తున్న సమయంలో 100 మందికి పైగా ఒక్కసారిగా ఇంటి పై దాడి దాడి చేసి జెసిబి లతో తమ ఇళ్లను కూల్చివేశారని బాధితులు మాధవి, అనూష, విజయలక్ష్మిలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో ఉన్న మహిళలు, పిల్లలు, వృద్దులు అని చూడకుండా తమ ఇళ్లను ఉన్నపలంగా కూల్చి వేయడంతో సర్వం కోల్పోయామని వారు తెలిపారు. ఈ ఘటనతో మంగళవారం బాధితులు రోడ్డుపై బైఠాయించి తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. తాముంటున్న ఇళ్ల స్థలాన్ని టిడిపి నాయకులు దొంగ రిజిస్ట్రేషన్‌లతో కొనుగోలు చేశామంటూ తమ అనుచరులను వెంటబెట్టుకుని జెసిబి లతో ఇళ్లను నేలమట్టం చేసి అర్ధరాత్రి తమను రోడ్డున పడేశారని కన్నీరు మున్నీరయ్యారు. ఇళ్లను కూల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకొని తక్షణమే తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రోడ్డుపై బాధితులు ఆందోళన చేయడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో వన్ టౌన్ సిఐ అక్కడికి చేరుకొని బాధితులకు సర్దిచెప్పి ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తామని వారికి హామీ ఇచ్చారు. బాధితులకు అండగా వైఎస్ఆర్సిపి నాయకులు అక్కడికి చేరుకొని టిడిపి నేతలు కూల్చి వేసిన దళితుల ఇంటిని పరిశీలించి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష మాట్లాడుతూ కడప నగరంలో కూటమి నేతల అరాచకాలు తారాస్థాయికి చేరాయని మండిపడ్డాడు. రాష్ట్రంలో జరుగుతున్న రెడ్ బుక్ రాజ్యాంగంతో అర్ధరాత్రి జెసిబి లతో ఇళ్లను కూల్చడం ఏ రాజ్యాంగ పాలనని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ లపై దౌర్జన్యాలు దాడులు ఎక్కువ అయ్యాయని మండిపడ్డాడు. ఈ తెలుగుదేశం ప్రభుత్వంలో అక్రమాలు, అరాచకాలు జరుగుతూ పేద ప్రజలకు న్యాయం జరగడం లేదని ఆయన విమర్శించారు.

# నెలటూరు గ్రామంలో ఎస్బిఐ నేచర్ ఫౌండేషన్ పారిశుధ్య శిబిరం

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** నెలటూరు గ్రామంలో ఎస్బిఐ నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ఆరోగ్యం అవగాహన కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఆరోగ్యకర జీవన విధానాన్ని అలవరచుకోవడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పూర్తి మద్దతు తెలిపారు. అలాగే మండల టిడిపి నాయకులు రవీంద్రరెడ్డి ప్రత్యేకంగా హాజరై కార్యక్రమాన్ని అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు చీపుర్లు, డస్ట్?బిన్లు, ఇంటి శుభ్రతకు అవసరమైన శుభ్రపరిచే ఫినాయిల్, బాత్రూమ్ యాసిడ్ తదితర పారిశుధ్య సామగ్రిని పంపిణీ చేశారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక రోగాలను నివారించవచ్చని నిర్వాహకులు వివరించారు. ఎస్బిఐ నేచర్ ఫౌండేషన్ ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య అవగాహన పెంచేందుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామస్థులలో మంచి స్పందనను పొందింది. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ నేచర్ ఫౌండేషన్ తరుపున డైరెక్టర్ వికాస్ బాలరాజు గారు,




కోఆర్డినేటర్ కె. బంగారు బాబు , కోఆర్డినేటర్ ఎస్ రామకృష్ణ , వైద్యాధికారి డాక్టర్. కే ఆర్ ప్రభంజన్ ,ఫార్మసిస్ట్ ఎస్ మహేశ్వరి ,ల్యాబ్ టెక్నీషియన్: ఎస్ మొహిద్దిన్ ,స్టాఫ్ నర్స్ పి. దీప్తి, గౌస్, వెహికల్ ఆపరేటర్ మహబూబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# సృష్టిలో అందరికీ వర్తించేలా వేమన పద్యాలు

## ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రచారం

**రాజుపాళెం,మేజర్ న్యూస్:** వేమన రాసిన పద్యాలలో ఇమిడి ఉన్న ఆధ్యాత్మిక జ్ఞానంపై త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక జమ్మలమడుగు కమిటీ సభ్యులు మంగళవారం అర్కటవేముల గ్రామంలో ప్రచారం నిర్వహించారు వేమన యొక్క జ్ఞానం అందరిలో గొప్పగా తీసుకువెళ్లాలనే సదుద్దేశం తో పరమ భక్తి భావంతో ఈ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు వేమన పద్యాలలో వేయి విధాలు అర్థాలు అమలు ఉండవచ్చని శోధించి చూస్తే అంత ఆత్మజ్ఞానమే ఉంటుందని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు తెలిపారు అన్నారు సృష్టిలో అందరికీ వర్తించేలా వేమన తన పద్యాలలో దైవ జ్ఞానం ఉంచడం జరిగింది అన్నారు ఈ ప్రచార కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక జమ్మలమడుగు కమిటీ అధ్యక్షులు రంగనాయకులు కమిటీ సభ్యులు



నరసింహ వెంకటరెడ్డి నాగరాజు రాజేశ్వరి మల్లేశ్వరి రామకృష్ణ చలపతి రమణ కునిషప్ప నరసప్ప తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
బుధవారం
28 జనవరి 2026

## 3.8 కోట్ల వ్యయంతో అడవిలోపల్లి రోడ్డు పనులకు శంకుస్థాపన

**- భూమిపూజ చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : కొన్ని ఏళ్లుగా రోడ్డు సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అడవిలోపల్లి గ్రామస్తుల కష్టాలను పరిష్కారం చేయడం కోసం ఎమ్మెల్యే షాజహాన్ భాష 3.8 కోట్ల రూపాయలతో కొత్తగా 10.3 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి భూమి పూజ చేశారు.మంగళవారం ఈ కార్యక్రమానికి ఆర్ అండ్ బి అధికారి అరవింద దేవి,ఎంపీడీవో తాజ్ మస్రూర్,పలువురు అధికారులు హాజరయ్యారు.రోడ్డు పనులను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 25 ఏళ్ల కాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న అడవిలోపల్లి గ్రామస్తుల కష్టాలు తీర్చేందుకు కూటమి పాలనలో 3.8 కోట్లతో రోడ్డును నిర్మిస్తున్నామని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజల కష్టాలను పట్టించుకోకుండా ఏకపక్ష నిర్ణయాలతో పాలన సాగించి,పేద ప్రజలతో చెలగాట మాడారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వేణుగోపాల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మున్నా నాయక్,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## విస్తృత వాహనాలు తనిఖీ చేపట్టిన ఎస్సై



సిద్ధవటం మేజర్ న్యూస్ : కడప, బద్వేల్ ప్రధాన రహదారి ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపాన మండల ఎస్సై మహమ్మద్ రఫీ వాహనాలు తనిఖీ చేపట్టారు మండలంలోని, సిద్ధవటం, బద్వేల్ ప్రధాన రహదారి ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపాన మంగళవారం సాయంత్రం మండల ఎస్సై మహమ్మద్ రఫీ వాహనాలు తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహన దారునికి హెల్మెట్, లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినమైన చర్యలు తప్పవని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు

## తాహసిల్దార్ కు ఘనంగా సన్మానం...



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె తాహసిల్దార్ మండలంలో ఏపీఐఐసీ భూముల సేకరణ, భూముల రీ సర్వే సమస్యల పరిష్కారం, గ్రీవెన్స్ డేలో రైతుల సమస్యలపై స్పందించిన తీరుపై ఆయనకు గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ నుండి ప్రశంసాపత్రం అందుకున్నారు. మంగళవారం స్థానిక టిడిపి నేతలు తాసిల్దారు శ్రీనివాసులను ఘనంగా సన్మానించి మండలంలో ఆయన చేస్తున్న రెవెన్యూ సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో రైతుల భూ సమస్యలు లేని మండలంగా తీర్చిదిద్దాలని కోరారు. అదేవిధంగా ఉత్తమ విఆర్ఓ, సర్వేయర్ గా ఎంపికైన ఎద్దుల వారి పల్లె వీఆర్వో వెంకటేష్, సర్వేర్ అనిల్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ముద్దుకృష్ణ, మండల సర్వేయర్ నాగరాజు, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, వెంకటరమణ, నరేంద్ర నాయుడు, వెంకట్ రెడ్డి, రామచంద్ర, అధికారులు, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# మదనపల్లెలో అంబరాన్నంటిన గణతంత్ర దినోత్సవ సంబరాలు

**- అన్నమయ్య జిల్లా ప్రగతికి సమిష్టిగా కృషిచేద్దాం - జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ పిలుపు - హాజరైన ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా**





మదనపల్లె,మేజర్ న్యూస్ : అమరవీరుల ఆశయాలను,లక్ష్యాలను ప్రతి ఒక్కరూ స్వీకరించి ప్రజా సేవకు,దేశ,రాష్ట్ర జిల్లా ప్రగతికి మనవంతు బాధ్యతగా కృషి చేద్దామని కలెక్టర్ నిషాంత్ కుమార్ పేర్కొన్నారు.భారతదేశ చరిత్రలో ఒక ముఖ్యమైన స్థానాన్ని కలిగి,దక్షిణ భారతదేశ శాంతినికేతన్ గా పిలువబడే మదనపల్లె కేంద్రంగా అన్నమయ్య జిల్లాను ఏర్పాటు చేసిన మొదటిసారి 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.బెంగుళూరు రోడ్డులోని బీటీ కళాశాల మైదానంలో కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి,పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి,జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ,సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణిలతో కలిసి మైదానంలో పెరేడ్ మార్చ్ ఫాస్ట్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేడు 77వ భారత గణితంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామన్నారు.జనవరి 26,1950 నుండి ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా జాతీయ పండుగ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటూ దేశ,రాష్ట్ర,మన ప్రాంత ప్రగతికి బాటలు వేసుకుంటున్నామన్నారు.మన జాతిపిత మహాత్మా గాంధీ,పండిట్ జవహర్ లాల్ నెహ్రూ,మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,జ్యోతిరావు పూలే,అల్లూరి సీతారామరాజు,కొమరం భీమ్ లతోపాటు ఎందరో అమరులు చేసిన ఎనలేని త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారథ్యంలో ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామన్నారు.మనమందరం వారి ఆశయాలను,లక్ష్యాలను స్వీకరించి దేశ,రాష్ట్ర,జిల్లా ప్రగతికి మనవంతు బాధ్యతగా కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా మదనపల్లె చారిత్రాత్మక వారసత్వాన్ని గుర్తు చేసుకోవాలన్నారు.జాతీయగీతం జనగణమన గేయాన్ని నోబెల్ గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ 1919లో మదనపల్లె బిటి కళాశాల నందు బెంగాలి నుంచి ఆంగ్లంలోకి అనువదించి మొదటి ప్రదర్శన చేయడం మన జిల్లాకు దక్కిన గౌరవమన్నారు.హోం రూల్ ఉద్యమంలో 1915లో రాయలసీమ ప్రాంతంలో మొట్టమొదట స్థాపించబడిన కళాశాల బిటి కళాశాల అని తెలిపారు.2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పది సూత్రాలతో ముందుకెళు తున్నారన్నారు. సీఎం ఆశయాలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం,ప్రజా ప్రతినిధులు జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి సమన్వయంతో కృషి చేస్తున్నారన్నారు.ఈ సందర్భంగా

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్త్రీశక్తి మహిళలకు ఉచితబస్సు ప్రయాణం ద్వారా 1.67 కోట్లమంది ఉపయోగించుకోవడంతో రూ.64.59 కోట్లు ఖర్చు చేశామన్నారు.పీజీఆర్ఎస్ లో 60,108 అర్జీలలో 55,792 అర్జీలను పరిష్కరించమన్నారు.రెవెన్యూ సదస్సులలో క్యూఆర్ కోడ్ తో రాష్ట్ర ప్రభుత్వ చిహ్నంతో 56,816 పాసుబుక్కులు ఇచ్చామన్నారు.అన్న క్యాంటీన్ల ఏర్పాటు చేసి నిరుపేదల ఆకలి తీరుస్తున్నామన్నారు.రైతులకు ఆదాయం పెంచేందుకు జిల్లా యంత్రాంగం పనిచేస్తోందన్నారు.ఇప్పటి వరకు రైతులకు14,275 మెట్రిక్ టన్నుల ఎరువులను విక్రయించామన్నారు.1,83,950 ఎకరాలలో మామిడి, టమోట, అరటి, బొప్పాయి వంటి పంటలు సాగులో ఉన్నాయన్నారు. 1,18,204 ఆవులు, గేదెల ద్వారా గతేడాది కంటే 25 % పెరిగి రోజు 10 లక్షల లీటర్ల ఉత్పత్తి జరుగుతోందన్నారు.ఎన్టీఆర్ భరోసా పథకం కింద జూన్ 2024 నుండి 1,94,168 మందికి రూ.2,048.86 కోట్లను పంపిణీ చేస్తున్నామన్నారు.పంచాయతీ రాజ్ శాఖ ద్వారా పల్లె పండుగ నిర్వహించి 145.78 కిలోమీటర్ల సీసీ రోడ్లు,7.78 కిలోమీటర్లు బిటి దారులు,55 కిలోమీటర్ల ప్రహరీగోడలు పూర్తి చేశామన్నారు.పీఎం గ్రామ సడక్ యోజన కింద రూ.90.34 కోట్లతో చేపట్టిన 17 గ్రామీణ రహదారులు చివరి దశలో ఉన్నాయన్నారు. ఆర్ అండ్ బిలో 1,444 కిలో మీటర్లలో గుంతలు పూడ్చేందుకు రూ.122 కోట్లు మంజూరు చేసిందన్నారు.హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు కింద రూ.480.22 కోట్లతో చేపట్టిన పుంగనూరు బ్రాంచి కాలువ లైనింగ్ పనులు 90% పూర్తయ్యాయన్నారు.పాపాగ్ని నదిమీద కట్టిన వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా 24 వేల ఎకరాలకు సాగునీరు అందుతోందన్నారు.జిల్లా కేంద్రంగా ఏర్పడిన మదనపల్లె పట్టణాన్ని ప్రభుత్వ సహకారంతో అన్నివిధాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు.ఈ వేడుకల్లో ఎస్పీ ధీరజ్ కునుబిల్లి,ఎఎస్పీ వెంకటాద్రి, ఎమ్మెల్యే షాజహాన్ బాష,డిఆర్ఓ మధుసూదన్ రావు,ఆర్డీఓ శ్రీనివాసులు, పట్టణానికి చెందిన వివిధ ప్రముఖులు,వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పోలీసులు,వివిధ పాఠశాలలు కళాశాలల విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

**అలరించిన పోలీసు జాగిలాలు**

పోలిసు జాగిలాలు.జాకీ,జూలీ, మ్యాగీలు నేరస్తులు వదిలి వెళ్లిన వస్తువులను,పట్టుకోవడం,నేరస్తులను గుర్తించడం,ఎర్రచందనం వాహనాల గుర్తింపు తదితరాలు చూపర్లను సంభ్రమాశ్చర్యాలకు గురి చేయడంతో చప్పట్లతో అభినందించారు. జిల్లా అభివృద్ధిని ప్రతిబింబించేలా 2047 స్వర్ణ ఆంధ్ర విజన్ ప్రణాళిక 10 సూత్రాలపై అవగాహన కలిగేలా వివిధ ప్రభుత్వ శాఖలు ప్రగతి శకటాలను ప్రదర్శించారు. ఇందులో గ్రే హౌండ్ బృందం,వజ్ర,మైన్ ప్రొటెక్టెడ్ వాహనాలు,రవాణా శాఖ వాహనం,పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి,ప్రణాళిక, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మరియు గృహ నిర్మాణ సంస్థ వాహనం,పరిశ్రమల,పర్యాటక శాఖ వాహనం,వైద్య ఆరోగ్యశాఖ,జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ,రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వాహనం,అటవీ,జల వనరుల శాఖ వాహనం,వ్యవసాయ,మత్స్యశాఖ వాహనం,జిల్లా పంచాయితీ శాఖ వాహనం,ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ వాహనం,ఉద్యాన శాఖ,సూక్ష్మ నీటి సాగు శాఖ వాహనం,రాయచోటి పురపాలక సంఘం వాహనం,సర్వే శాఖ వారి రియల్ టైం గవర్నెన్స్ శకటం,విద్యాశాఖ,సమగ్ర శిక్ష వాహనం, 108, 104వాహనాలు,తదితర ప్రగతి శకటాల ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నాయి.

**అబ్బురపరిచిన అగ్నిమాపక విన్యాసాలు**

అనుకోకుండా ఎప్పుడైనా అగ్ని ప్రమాదాలకు గురి అయినపుడు వాటిని ఆర్పేందుకు అబ్బురపరిచే విధంగా అగ్నిమాపక శాఖ వారు చూపిన అగ్నిమాపక శాఖ విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:**

బసినికొండ జడ్పీహైస్కూల్,నవోదయ,బి.కొత్తకోట భారతి పాఠశాల,సైనిక్ స్కూల్ కలికిరి, విశ్వం పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతాలకు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.వీరికి బహుమతులు,ప్రశంసాపత్రాలను అందజేశారు.అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు,అవార్డులు,బహుమతులను కలెక్టర్ బహుకరించారు. ఎగ్జిబిషన్ స్టాళ్లను జిల్లా కలెక్టరు, ఎస్పీ, డిఆర్ఓ,సబ్ కలెక్టర్లు,ఆర్డీఓ,జిల్లా అధికారులు తదితరులు సందర్శించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమాలు ముగిశాయి.

## గ్రామల్లో వైసీపీ పార్టీ బలోపేతమే లక్ష్యం : ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి



నందలూరు మేజర్ న్యూస్: నందలూరు మండలంలోని నందలూరు గ్రామ పంచాయతీ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి కమిటీల ఏర్పాటు గురించి నందలూరు మండల ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి మరియు నందలూరు మండల పార్టీ కన్వీనర్ సిద్దవరం గోపి రెడ్డి నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మీద అభిమానం పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించి వారిని గ్రామ కమిటీలలో స్థానం కల్పించి వారికి గుర్తింపు కార్డు అందజేయడం జరుగుతుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం లభిస్తుందని వారు చెప్పడం జరిగినది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా కోర్లకుంట సుధాకర్, యువత అధ్యక్షులు పిట్టల నరసింహులు, మహిళా అధ్యక్షురాలు పెనుభాల రాజమ్మ, బీసీ అధ్యక్షులు పోలుబోయిన పెద్ద సుబ్బయ్య, ఎస్ సి అధ్యక్షులు తుమ్మలూరి నరసింహులు, రైతు అధ్యక్షులు పత్తురు పిరయ్యలను ఎన్నిక చేయడం జరిగింది. సౌమ్యనాథ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ అరిగేల సౌమిత్రి, ప్రచార విభాగం జిల్లా అధ్యక్షులు గీతాల నరసింహారెడ్డి, ఎంపీటీసీ సోమిశెట్టి ప్రభాకర్,సుభాన్ బాషా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత ఆరోగ్యకర జీవనశైలితో సమాజ అభివృద్ధి

వై.వి.యు. వి.సి. ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్



**వైవియు పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** యువత ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని వై.వి.యు వి. సి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు.యోగి వేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో "యువతలో ఆరోగ్యకర జీవనశైలి ప్రోత్సాహం" అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించే ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ (టిఓటి) కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ శారీరక వ్యాయామం లేకపోవడం, అనారోగ్యకర ఆహార అలవాట్లు, మానసిక ఒత్తిడి, సరైన నిద్ర లేకపోవడం వల్ల జీవనశైలి సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాధికారులు విద్యార్థులకు మార్గదర్శకులుగా, ఆరోగ్య దూతలుగా పనిచేయాలని సూచించారు. వైవియు ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త డా. ఎన్.వెంకటరామిరెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ శిక్షణ ఉద్దేశాన్ని వివరించారు. యువతలో ఆరోగ్యకర జీవనశైలిని విస్తృతంగా ప్రచారం చేయడానికి ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తదుపరి సెషన్లలో కడప ప్రభుత్వ వైద్య కళాశాల వైద్య నిపుణులు ఎండీ డా. బొలిశెట్టి రాకేష్ ఆరోగ్యకర జీవనశైలిపై అవగాహన కల్పిస్తూ సమతుల ఆహారం, నిత్య వ్యాయామం, ఒత్తిడి నియంత్రణ, నివారణాత్మక వైద్యం ప్రాధాన్యతను వివరించారు. జీవనశైలి మార్పులతో అనేక అనారోగ్యాలను నివారించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాధికారులు పాల్గొన్నారు.

# 'చీనీ'కి తెగుళ్ల పోటు

### ఆర్థికంగా నష్టపోతున్న ఉద్యాన రైతులు



**తొండూరు మేజర్‌న్యూస్:** మండలంలోని చీనీ పంటలకు వింత వైరస్ తెగులు సోకుతోంది. దీంతో వందలాది చెట్లు ఎండి పోతున్నాయి. రైతులు లక్షలాది రూపాయలు నష్టపోతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో రైతులు చీనీ పంటను సాగు చేశారు. తొండూరు మండలం మల్లేల గ్రామానికి చెందిన భూమిరెడ్డి రవీంద్రారెడ్డి ఎనిమిది ఎకరాల్లో చీనీ తోటను సాగు చేశాడు. రెండు పంటలు తీసుకున్న తరువాత చెట్లకు వైరస్ తెగులు సోకటంతో చెట్లు మొత్తం ఎండిపోయాయి. వింత వైరస్? సోకటంతో ఒక్కొక్క చెట్టు ఎండిపోతోంది. ఎండిన చెట్లను తొలగించి వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటుతున్నారు. ఇప్పటికే 230 చెట్లు పూర్తిగా ఎండిపోయాయి. ప్రస్తుతం చీనీ తోటలో పంట మంచి కాపు దశలో ఉంది. ప్రతి చెట్టుకు కాయలు కూడా విరగకా శాయి. ఓవైపు నీటి తడులు ఇస్తున్నా.. చెట్లు ఎండిపోతుండటంతో రైతు లబోదిబోమంటున్నాడరు. ఆకులు ముడతలు పడటం,కాపు వచ్చికాయలు కాసిన పచ్చని చెట్లు ఎండి పోవడం జరుగుతోంది. 230 చెట్లు ఒక్కసారిగా ఎండిపోవటంతో ఏంచేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు. ప్రస్తుతం చీనీకి మార్కెట్?లో మంచి ధర పలుకుతోందని,పంటలు చేతికి వచ్చే సమయంలో చెట్లు ఎండి పోతుండటంతో రైతులకు అంతు చిక్కటం లేదు. ఈ వైరస్? నివారణకు రాష్ట్రంలో సరైన మందులు లేకపోవడంతో బెంగళూరు నుంచి మందులు తెప్పించుకుని పిచికారి చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ మందులు ఎన్నిసార్లు పిచికారి చేసినా చెట్లు మాత్రం నిలబడటంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీని చెట్లు ఎండిపోతున్న హార్టికల్చర్ అధికారులు పరిశీలించకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా హార్టికల్చర్? అధికారులు స్పందించి చీనీ తోటలు సాగు చేస్తున్న రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలు విజయవంతం చేయాలి

### సీకే దిన్నె మండలంలో కరపత్రాల ఆవిష్కరణ



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** గుంటూరులో ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 1 వరకు జరగనున్న అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని మంగళవారం సీకే దిన్నె మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం కడప జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ... గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరం ఆవరణలో జరిగే ఈ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో వ్యవసాయ రంగ సమస్యలపై సదస్సులు, సెమినార్లు, ఎగ్జిబిషన్‌తో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగానికి చెందిన నిపుణులు, మేధావులు ఈ సమావేశాల్లో పాల్గొని రైతాంగ సమస్యలపై విస్తృతంగా చర్చిస్తారని చెప్పారు. మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కబంధ హస్తాలకు అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రమాదకరమైన చట్టాలు తీసుకొస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగానికి తీవ్ర నష్టం కలిగించే విధంగా అమెరికాతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లు చేసుకోవడం అత్యంత ప్రమాదకరమని విమర్శించారు. దేశ రైతాంగం కోరుతున్నట్టుగా మద్దతు ధరలకు గ్యారంటీ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో రైతాంగ సమస్యలపై లోతైన చర్చ జరిపి భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశాలను విజయవంతం చేయాలని జిల్లా రైతాంగాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాలకృష్ణయ్య, మండల కమిటీ నాయకులు చిన్న సిద్ధయ్య, వెంకటరెడ్డి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆఖిల భారత రెడ్డి సంఘములో పలువురు నియామకాలు

**చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా నోమేష్ రెడ్డి**

**కడప జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు గా తుమ్మల శివ శంకర్ రెడ్డి**

**పోరుమామిళ్ల మండల అధ్యక్షులు గా వి.జగన్ మోహన్ రెడ్డి**

**ప్యాపిలి మండల రైతు విభాగం అధ్యక్షులు గా అంకిరెడ్డి జగదీశ్వర రెడ్డి నియామకం**

**ఏబిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి**






**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** అఖిల భారత రెడ్డి సంఘం లో పలువురిని నియమించినట్లు అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులునారుపల్లె జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అఖిల భారత రెడ్డి సంఘంలో పలువురు నియమించి వారికి నియామక పత్రాలు అందజేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తెలిపారు.చిత్తూరు జిల్లా అధ్యక్షులు గా తూర్పు నోమేస్ రెడ్డి , వైయస్సార్ కడప జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులుగా తుమ్మల శివశంకర్ రెడ్డి, వైయస్సార్ జిల్లా పోరుమామిళ్ల మండల అధ్యక్షులుగా వెన్నపూస జగన్మోహన్ రెడ్డి , నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం రైతు విభాగం అధ్యక్షులుగా జగదీశ్వరరెడ్డి లను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ వివిధ పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘము తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు. మీ నాయకత్వంలో రెడ్డి యువత, మహిళాలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని మన స్ఫూర్తిగా ఆశిస్తున్నాము.

**రెడ్డి సమాజం ఐక్యమే మన బలం**

మీ సేవా ప్రయాణం విజయవంతం కావాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నామని తెలిపారు.పదవులు పొందిన వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో పదవులు ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతల రెడ్డి, ఇతర రాష్ట్ర, జిల్లాల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అన్నారు

# కోమన్నోతుల హైస్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవం

**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని కోమన్నోతుల గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెడ్?మాస్టర్ వి. విజయభాస్కర్ చేతుల మీదుగా దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్‌కు 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం లభించగా, 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చి దేశం ఒక ప్రజాస్వామ్య, సార్వభౌమ, గణతంత్ర దేశంగా అవతరించిందని తెలిపారు. అందుకే ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటామని చెప్పారు. గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకునే సంప్రదాయం 1950 జనవరి 26న ప్రారంభమైందని, దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ 21 ఫిరంగుల సెల్యూట్ స్వీకరించి జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించారని వివరించారు. అప్పటి నుంచే ఈ రోజును జాతీయ సెలవుదినంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సామాజిక శాస్త్ర ఉపాధ్యాయులు డి. నాగశివయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ 1949 నవంబర్ 26న ఆమోదించగా, 1950 జనవరి 26 నుంచి అది అమలులోకి వచ్చిందని చెప్పారు. భారత్ రాష్ట్రాల సమాఖ్యగా, పార్లమెంటరీ వ్యవస్థతో కూడిన గణతంత్ర దేశమని వివరించారు. భారత జాతీయ జెండాను పింగళి వెంకయ్య రూపకల్పన చేశారని, మొదట ఎరుపు,ఆకుపచ్చ రంగులతో ఉన్న జెండాలో గాంధీజీ సలహాతో తెల్లరంగును జోడించారని తెలిపారు. అనంతరం చరఖా స్థానంలో అశోక చక్రానికి స్థానం లభించిందని, 1947 జులై 22న రాజ్యాంగ సభ సమావేశంలో ప్రస్తుత త్రివర్ణ జెండాను స్వీకరించారని వివరించారు. తాను కూడా ఈ పాఠశాల విద్యార్థినే అని గర్వంగా పేర్కొన్నారు. అలాగే ఈ సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన వారికి, అలాగే ప్రతి ఉత్తీర్ణ విద్యార్థికి రూ. 5,000 ప్రోత్సాహకంగా అందిస్తానని ప్రకటించారు. హిందీ ఉపాధ్యాయురాలు టి. ఉమామహేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి పాఠశాల, గ్రామం, మండలం, జిల్లా స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిం చారు. ఇంగ్లీష్ ఉపాధ్యాయులు టి. వీరభాస్కర్ మాట్లాడుతూ, ఈ 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గౌరవం తీసుకురావాలని సూచించారు. అలాగే ఇంగ్లీష్ రైటింగ్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు తన స్వంత ఖర్చుతో విద్యా సామగ్రిని అందజేశారు. పీ.ఈ.టీ ఎం. కృష్ణవేణి విద్యార్థులకు జాతీయ గీతా లు నేర్పించారు. డాన్స్ కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు, కోకో, రన్నింగ్ పోటీ లలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు హెడ్‌మాస్టర్ విజయభాస్కర్ మరియు ఎస్ఎంసీ చైర్మన్ వాసుదేవ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.




## మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలన

### శ్రీ నిత్య పూజ కోనలో అడిషనల్ ఎస్పి పార్కింగ్ ప్రదేశాలను పరిశీలన



సిద్ధవటం మేజర్ న్యూస్ : మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల వాహనాలు నిలుపుదల చేసే పార్కింగ్ ప్రదేశాలను ఏఎస్పి, మనోజ్ కుమార్ హెగ్డే మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి, నెల, 14,15,16, తేదీలలో 3 రోజులు పాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల వాహనాలు నిలుపుదల చేసేందుకు 6 పార్కింగ్ ప్రదేశాలను గుర్తించామని పంచలింగాల గుడి వద్ద పోలీస్ కంట్రోల్ ఏర్పాటు చేసి కాలినడకన వెళ్లే మార్గంలో కొన్ని ప్రదేశాలలో భక్తుల రద్దీ దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా తగు ఏర్పాట్లు చేస్తున్నామని, ఆర్టీసీ బస్సులు నిలుపుదల చేసే వద్ద భక్తులు దిగేటప్పుడు తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా పెట్టుకోవాలని తెలిపారు సన్నిధానంలో భక్తులు క్యూ లైన్ లో వచ్చి ప్రతి ఒక్కరూ దర్శనం చేసుకోవాలని, వృద్ధులు వికలాంగుల కు సూచించిన ప్రదేశాలలో వెళ్లాలని తెలిపారు, ఆలయ సంప్రదాయాలతో ఆయనకు ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం చైర్మన్, జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు, ఎస్సై మహమ్మద్ రఫీ, డిప్యూటీ రేంజర్, ఓబులేసు, ఎండోమెంట్ సిబ్బంది చంద్ర, ఫారెస్ట్ సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు

## ప్రసన్న వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి సహకరించండి...

### టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డికి వినతి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లి పురాతన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి సహకరించాలని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డిని కూటమి నాయకులు కోరారు. మంగళవారం టిటిడి బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు చల్లపల్లి నరసింహారెడ్డి ని కోసువారిపల్లి స్వామివారి బ్రహ్మోత్సవాలకు టిటిడి అధికారులు, కూటమి నాయకులు ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి ప్రధాన అర్చకులు కృష్ణస్వామి, రమేష్ స్వాములు వెంకటేశ్వర స్వామికి భాను ప్రకాష్ రెడ్డి, చల్లపల్లి నరసింహారెడ్డి ల పేరుతో ప్రత్యేక పూజలు, అర్చనలు అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు టిటిడి ఆధ్వర్యంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల నిర్వహణ, భక్తులకు అందుతున్న సేవలపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు 2010 లో టీటీడీ పరమైన ఈ పురాతన ఆలయానికి నూతన కళ్యాణమండపం, పుష్కరిణి, ఆలయంలో ఇద్దరు వేద పండితులు, స్వీపర్లు, వసతి గృహాలు, నూతన తేరు, ఏర్పాటు చేసి తంబళ్లపల్లె మండలంలో ఆలయాల సముదాయం ఉన్నందున పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని కోరారు. టిటిడి ఆలయానికి సంబంధించిన సమస్యలను టిటిడి బోర్డు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తూ బ్రహ్మోత్సవాల నిర్వహణలో అధికారులు, అర్చకులు, స్థానిక నాయకులు చేసిన కృషిని కొనియాడారు. వారి వెంట బిజెపి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## టిడిపి నూతన కమిటీలు సరికొత్త ఉత్సాహంతో పనిచేయాలి

### - స్థానిక సంస్థల ఎన్నికల్లో సమిష్టిగా సత్తాచాటాలి - తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పిలుపు

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లి నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులందరికీ రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.మంగళవారం స్థానిక నీరుగట్టువారిపల్లెలో ఆయన స్వగృహం నందు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మదనపల్లె పట్టణ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ,ప్రధాన కార్యదర్శి రామాంజులు,ఉపాధ్యక్షులు మంజునాథ్, మదనపల్లి రూరల్ అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు,రామసముద్రం మండల అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్,తెలుగు యువత అధ్యక్షులు ముద్దుకృష్ణమ నాయుడు,ప్రధాన కార్యదర్శి ఉమేష్ బోనాల,పట్టణ తెలుగు యువత అధ్యక్షులు ప్రణయ్ కుమార్ రాయల్,మీడియా కో - ఆర్డినేటర్ కలిశం ప్రకాష్ నాయుడు,పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి హోటల్ శంకర,మండల తెలుగు యువత అధ్యక్షులు ధనా యాదవ్,నిమ్మనపల్లి మండల తెలుగు యువత అధ్యక్షులు శివకృష్ణ,ప్రధాన కార్యదర్శి గణపతిలను శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నింట విజయం సాధించడానికి అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పార్టీని బలోపేతం చేసి విజయ బావుటా ఎగురవేసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.పదవులు అలంకారం కాదని,బాధ్యతతో పార్టీకి సేవలందించి ప్రజలకు చేరువ కావాలన్నారు.అధిష్టానం పార్టీకి కష్టపడిన వారిని గుర్తించి బాధ్యతలు అప్పగించడం జరిగిందని స్పష్టం చేశారు.రానున్న మూడు దశాబ్దాల పాటు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండే విధంగా నూతన కమిటీలు సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి అందరి మన్ననలు అందుకోవాలని



ఆకాంక్షించారు.మదనపల్లి అభివృద్ధి విషయంతోపాటు జిల్లాపైన ప్రతిపక్ష వైసీపీ చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టారు.పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు గౌరవం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మండ్యం ప్రభాకర్,ఆర్టీసీ డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా),సీనియర్ నాయకులు ఎస్.ఏ మస్తాన్,రాష్ట్ర నాయి బ్రాహ్మణ నాయకులు మంగళ ప్రభాకర్,ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు కాశీ శ్రీరామ్,ఏఎంసి డైరెక్టర్ సుబ్రహ్మణ్యం రెడ్డి,బీసీ సెల్ ఉపాధ్యక్షులు రామకృష్ణ,బండి అమర,పిచ్చుక నాగేంద్ర,బిజెపి యువనాయకులు సింహం శ్రీకాంత్,పూజారి అంజి,మాజీ కౌన్సిలర్ లక్ష్మీదేవి,పట్టణ కార్యదర్శి ఈశ్వరి,నాగరాణి,తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

## తైవాన్ దేశంలో ఉన్నత విద్య,ఉపాధి అవకాశాలు పుష్కలం





కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మిట్స్ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు ఈసిఈ విభాగం వారు మిట్స్ అల్యూమిని రిలేషన్స్ వారి ఆధ్వర్యంలో కెరీర్ ఆపర్చునిటీస్ ఇన్ తైవాన్ అంశంపై మంగళవారం అతిథి ఉపన్యాసాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి రిసోర్సుపర్సనుగా ఎన్.ఉమేశ్వర్ రెడ్డి,నేషనల్ యంగ్ మింగ్ చియో తుంగ్ విశ్వవిద్యాలయం,తైవాన్ నుండి ఎలక్ట్రో ఫిజిక్స్ నందు పి.హెచ్.డి పొందిన మిట్స్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తైవాన్ దేశంలో హయ్యర్ ఎడ్యుకేషన్ చేయుటకు ఎన్నో యూనివర్సిటీలు స్టేట్ ఫండ్ తో కూడిన అడ్మిషన్లు అందిస్తున్నాయని,విద్యార్థులు వాటిని ఉపయోగించుకోవాలన్నారు .తైవాన్ ఆర్థిక రంగంలోనే కాకుండా విద్యలో కూడా గణనీయమైన ముద్ర వేసిందని, అతిపెద్ద ఉత్పాదక కేంద్రాలు మరియు అత్యంత వేగవంతమైన ఆసియా ఆర్థిక వ్యవస్థలలో,తైవాన్ ఆసియా నడిబొడ్డున ఉన్న ఒక అందమైన దేశమన్నారు. విద్యార్థులు తైవాన్‌లో హయ్యర్ ఎడ్యుకేషన్ అభ్యసించాలనుకున్నప్పుడు తైవాన్‌కు విద్యార్థి వీసా ఇవ్వబడుతుందని,ఈ వీసాకు అనేక ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయని విద్యార్థులు వాటిని ఉపయోగించుకోవాలన్నారు.ప్రస్తుతం,తైవాన్‌లోని అనేక అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలలో విద్యార్థుల అనేక గ్రూపులలో మాస్టర్స్ లేదా పీహెచ్‌డీని అభ్యసిస్తున్నారని చెప్పారు.తైవాన్‌లోని చాలా మంది భారతీయ విద్యార్థులు ఇంజినీరింగ్, నేషనల్ సైన్సెస్,లైఫ్ సైన్సెస్, మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్, బిజినెస్ మరియు మేనేజ్‌మెంట్ రంగాలలో హయ్యర్ ఎడ్యుకేషన్ అభ్యసిస్తున్నారన్నారు.తైవాన్ విశ్వవిద్యాలయాలు ఎక్కువ మంది భారతీయ విద్యార్థులను రిక్రూట్ చేసుకోవడానికి ఇష్టపడతాయని,వివిధ అంశాలలో రాణిస్తారని అక్కడ వారికీ ఒక నమ్మకమని అన్నారు.మన యూనివర్సిటీకి తైవాన్ లో గల యూనివర్సిటీలతో ఎంఓయూలు ఉన్నాయని,తద్వారానే తాను కూడా తైవాన్ కు వెళ్లి పీ.హెచ్డి పూర్తి చేసినట్లు,ఇందుకు సహాయ సహకారాలు అందించిన మేనేజర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ ఆఫీసర్ యూ.విజయలక్ష్మి,ఈసిఈ విభాగం వారికి,మిట్స్ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో-ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ యు.విజయ లక్ష్మి, ఈ.సి.ఈ విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్,అల్మిని కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.నాగశ్వేత,సి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యలో ముగిసిన అంతర్ యూనివర్సిటీల క్రికెట్ జట్టు ఎంపిక ప్రక్రియ



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 21న జె.ఎన్.టి.యు అనంతపురం ఆధ్వర్యంలో జరిగిన అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ జట్టు ఎంపిక మరియు శిక్షణ మంగళవారం ముగిసింది.కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ జట్టుకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ ప్రతి విద్యార్థి క్రీడారంగంలో రాణించాలని దీనివలన మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలివితేటలు పెరుగుతాయన్నారు.ఈ జట్టులో ఎంపికైన విద్యార్థులు జనవరి 29 నుండి ఫిబ్రవరి 5 వరకు మైసూరులోని జె.ఎస్.ఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీలలో జరగబోయే అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలలో జె.ఎన్.టీ.యు టీంలోని 16 మంది విద్యార్థులు మరియు ఇద్దరు కోచులు పాల్గొంటారని వివరించారు.ఈ క్రికెట్ జట్టు ఆ పోటీలలో సత్తా చాటాలని ఆకాంక్షించారు.

## స్వర్ణోదయ వృద్ధాశ్రమంలో ఆరోగ్య పరీక్షలు



కలికిరిమేజర్ న్యూస్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మేడికుర్తి డాక్టర్ బి. కావ్యగాంధ ఆధ్వర్యంలో కె .రెడ్డివారిపల్లి, మరియు కోర్లకుంట సర్వోదయ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కావ్యగంధ మాట్లాడుతూ 60 సంవత్సరాల పైబడిన వారు అందరూ ఆరోగ్య నియమాలను పాటించాలని మరియు ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని తెలియజేశారు. మానసిక సమస్య లు, వృద్ధాప్య సమస్యలు గురించి అవగాహన ఇవ్వడం జరిగింది. ప్రతినెల ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేసుకోవాలని తెలియజేశారు.ముఖ్యంగా షుగర్ పరీక్షలు,రక్తపోటు పరీక్షలు హెచ్ బి పరీక్షలు చేయడం జరిగినది. దాదాపు ఈ స్వర్ణోదయ వృద్ధాశ్రమంలో 40 మందికి ఆరోగ్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కావ్య గాంధ, సూపర్వైజర్ సుధాకర్, గిరిజమ్మ, లాబ్ - టెక్నీషియన్ సందీప్, ఎం ఎల్ హెచ్ పి గీత, ఏఎన్ఎం రెడ్డీబి, మల్లీశ్వరి, ఆశ, రేష్మ, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కరించండి



గాలివీడు,మేజర్ న్యూస్; మండలకేంద్రంలోని స్థానిక చిన్నపరెడ్డి మిషన్ వద్ద గల నిమ్మయకాయల వీధిలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు.మంగళవారం ఉదయం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళలు మకుమ్మడిగా ఎంపీడీఓ చంద్రమౌళీశ్వర్ ను కలసి తమ గోడును వెళ్లబుచ్చుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 15 రోజులుగా తాగునీరు సరఫరా కావడం లేదన్నారు.కనీసం వారంలో రెండు రోజులు కూడా నీరు సరిగ్గా వదలడం లేదని మహిళలు ముక్తకంఠంతో అధికారులను నిలదీశారు.గతిలేని పరిస్థితుల్లో నూలివీడు మార్గంలో ప్రధాన రహదారిపై గల చేతి పంపును ఆశ్రయించి దాహార్తిని తీర్చుకుంటున్నామని వాపోయారు. వేసవి మొదలవ్వకనే పరిస్థితి ఇలా ఉంటే మార్చి మాసం వచ్చేసరికి తాగునీటి కష్టాలు ఎలా వుంటాయోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వెంటనే ఎంపిడిఓ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి తాగునీటి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించి వెనుదిరిగారు.

# ఉచిత పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

ఏడి వెంకట ముని నాయుడు




కలికిరి మేజర్న్యూస్: ఉచిత పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలికిరి పశు వైద్య ఉప సంచాలకులు డాక్టర్ వెంకట ముని నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కలికిరి మండలం,చికటిపల్లి మరియు పరపాట్ల పంచాయితీకి చెందిన పారపట్ల కురప్పల్లి , రంగనాథపురం గ్రామాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సుమారు 200 పశువులకు 1000 గొర్రెలకు 50 దూడలకు నట్టల నివారణ సుమారు 30 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు 25 పశువులకు సాధారణ వ్యాధుల చికిత్సలు చేయడం జరిగినది. ఈ సందర్భంగా రైతులకు ఏడాది కి ఒక దూడ మరియు పశు పోషణ పైన పునరుత్పత్తి పైన మరియు గొర్రెల కాపరులకు అధిక ఉత్పత్తి పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డా కె వెంకటముని నాయుడు, సహాయ సంచాలకులు, కలికిరి , డా కీర్తి పశు వైద్య పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు, మేడి కూర్తి ,డా గిరినాథ్ రెడ్డి,పశు వైద్య సహాయ శస్త్ర చికిత్సకులు,మహల్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర కార్యాలయంలో నాగముని రెడ్డి



సిద్ధవటం మేజర్ న్యూస్ : మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయము నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఐటీ, విద్య శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారు నిర్వహించిన జిల్లా కమిటి సమావేశంలో హాజరైన రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు అండ్లూరి నాగముని రెడ్డి, కార్యదర్శి కంభం కొండవీటి సింహం, టక్కోలి డీలర్ శివశంకర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పట్టణాభివృద్ధికి బాటలు వేసిన కూటమి ప్రభుత్వం



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు పట్టణంలో 65 లక్షల వ్యయం తో సిమెంట్ రోడ్డు భూమి పూజ నిర్వహించిన ముక్కా రైల్వే కోడూరు రూపానంద రెడ్డి మరియు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , ముక్కా సాయి వికాస్ రెడ్డి మౌలిక వసతుల అభివృద్ధిలో మరో కీలక అడుగు... రైల్వే కోడూరు పట్టణంలో సిమెంట్ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన ముక్కా రూపానంద రెడ్డి గారు మరియు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ గారు,ముక్కా సాయి వికాస్ రెడ్డి ప్రజలకు సౌకర్యవంతమైన జీవనం లక్ష్యం... ముక్కా రూపానంద రెడ్డి గారు మరియు అరవ శ్రీధర్ ఆధ్వర్యంలో రైల్వే కోడూరు పట్టణంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ రైల్వే కోడూరు పట్టణంలో పట్టణాభివృద్ధిలో భాగంగా సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిరైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ ఉ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ , ముక్కా సాయి వికాస్ రెడ్డి . పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి గారు మాట్లాడుతూ, “పట్టణ అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోందని, మెరుగైన మౌలిక వసతులతో ప్రజలకు సౌకర్యవంతమైన జీవనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని” తెలిపారు. అరవ శ్రీధర్ గారు మాట్లాడుతూ, “సిమెంట్ రోడ్ల నిర్మాణంతో పట్టణంలో రవాణా సమస్యలు తీరతాయని, ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని” పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తాతంశెట్టి నాగేంద్ర , జయప్రకాశ్ , కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభివృద్ధి కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

# రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ చేయించుకోండి.. డిఏఓ శివన్నారాయణ..



ములకలచెరువు, మేజర్న్యూస్: ములకలచెరువు మండలంలోని వేపూరుకోట,మద్దినాయునిపల్లి పంచాయతీలో మంగళవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివన్నారాయణ ఆకస్మిక తనిఖీ చేశారు. వేపూరి కోట పంచాయతీలో రి సర్వే కారణంగా రైతులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఆయన రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని రైతులకు సూచించారు. అదేవిధంగా సచివాలయం సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. అనంతరం సమీపంలోని అనప, వేరుశనగ మరియు పలు పంటలను పరిశీలించారు.రైతులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఏడిఏ రమేష్, ఏవో స్రవంతి, మరియు సిబ్బంది కృష్ణ, రైతులు తదితరులు ఉన్నారు.

# శ్రీ వారాహి నృత్యాలయ బృందానికి సత్కారం




కలికిరి మేజర్ న్యూస్ : జనవరి 26 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కడప కలెక్టర్ అట్ హోమ్ నందు జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో శ్రీ వారాహి నృత్యాలయ వారి శిష్య బృందం చేత ప్రత్యేక నృత్య ప్రదర్శన ఇవ్వటం జరిగింది. ఇందులో పిల్లలు చేసిన నృత్యాన్ని అభినందిస్తూ కడప కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి జమ్మలమడుగు శాసనసభ్యులు సిహెచ్ ఆదినారాయణ రెడ్డి మరియు ఇతర ముఖ్య అతిథులు శ్రీ వారాహి నృత్యాలయ భరతనాట్యం గురువులు నంది అవార్డు గ్రహీత నాగలక్ష్మి వ్యాస్ మరియు వారి శిష్య బృందాన్ని అభినందించి, మొమెంటోస్ బహుకరించి, సత్కరించారు. ఈ నృత్య ప్రదర్శన గావించిన చిన్నారులంతా ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.

# అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో..



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండలంలోని వేపూరి కోటలోని అంగన్వాడి కేంద్రాలను మంగళవారం ఎంపీడీవో హరి నారాయణ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అంగన్?వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం, హాజరు పట్టికలు, మౌలిక సదుపాయాలు, రికార్డులను పరిశీలిస్తున్నారు. తనిఖీలలో భోజనం నాణ్యత, ప్రీ-స్కూల్ బోధనపై సిబ్బందికి కీలక సూచనలు ఇచ్చారు.పౌష్టికాహారం పరిశీలన గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు సరఫరా చేస్తున్న గుడ్లు, పాలు, బియ్యం, పప్పుల నాణ్యతను తనిఖీ చేశారు. రికార్డుల తనిఖీ హాజరు పట్టికలు స్టాక్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. బోధన, మౌలిక సదుపాయాలు, పిల్లలకు బోధిస్తున్న గేయాలు, అక్షరమాల, కేంద్రంలో మౌలిక సదుపాయాలను ఉన్నతాధికారులు సమీక్షించారు. పిల్లలను సొంత పిల్లలుగా చూసుకోవాలని, 100% హాజరు ఉండేలా చూడాలని అంగన్వాడి సిబ్బందికీ సూచనలు ఇచ్చారు. నిల్వల తనిఖీ, సరుకుల నిల్వలు, పంపిణీ తీరును పరిశీలించి, ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని హెచ్చరించారు.

# పార్టీ సిద్ధాంతాలే మన విజయానికి పునాదులు : టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి



కడప రూరల్ మేజర్ న్యూస్: పార్టీ సిద్ధాంతాలే మన విజయానికి పునాదులని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పార్లమెంట్ స్థాయి కమిటీ వర్క్ షాప్‌లో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి పాల్గొని కమిటీ సభ్యులకు కీలక శిక్షణ ఇచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు,టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు సమక్షంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి పార్టీ ఆశయాలను, సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో పార్లమెంట్ కమిటీ సభ్యుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలు, మారుతున్న సమీకరణాలకు అనుగుణంగా పార్టీ కేడర్‌ను ఎలా సన్నద్ధం చేయాలో ఆయన వివరించారు. ముఖ్యంగా క్రమశిక్షణతో కూడిన నాయకత్వం, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధానాలపై ఆయన సభ్యులకు దిశానిర్దేశం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా, రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దే లక్ష్యంలో ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ వర్క్ షాప్‌లో పార్టీ ముఖ్య నాయకులు, పార్లమెంట్ స్థాయి కమిటీ ప్రతినిధులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదు రోజుల పని విధానం ఎంతో అవసరం

### ఏపీజీబీ అసిస్టెంట్ మేనేజర్ కిషోర్ కుమార్ రెడ్డి




**పులివెందుల, మేజర్‌న్యూస్:** బ్యాంకింగ్ రంగంలో ప్రస్తుతం ఐదు రోజుల పని విధానం ఎంతో అవసరం అని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ పిలుపుమేరకు స్థానిక ఎస్బిఐ వద్ద మంగళవారం బ్యాంకు ఉద్యోగులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పౌరుడికి విశిష్ట సేవలు అందించడంలో బ్యాంకులు ముందువరుసలో ఉంటాయన్నారు. నిపుణుల అభిప్రాయం మేరకు బ్యాంకింగ్ వ్యవస్థలో ఐదు రోజుల పని విధానం చాలా ముఖ్యమన్నారు. ఈ విధానాన్ని అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి అంటూ తెలిపారు. ప్రస్తుతం జీవిత బీమా సంస్థ తరహాలో బ్యాంకులకు కూడా ఐదు రోజుల పని విధానం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి మోడీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ స్పందించి తమ డిమాండ్ కు సానుకూలంగా స్పందించాలని ఆయన కోరారు. లేనిపక్షంలో తమ డిమాండ్ సాధన కోసం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన హెచ్చరించారు. తమ న్యాయమైన డిమాండ్ ను ప్రభుత్వాలు సానుకూలంగా స్పందిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పట్టణ పరిధిలోని వివిధ బ్యాంకుల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఈ రోబో రైతుమిత్ర



**తొండూరు మేజర్‌న్యూస్:** ఆధునిక సాంకేతికత ప్రవేశంతో రైతు పని సులభతర తరమవుతోంది. ఇప్పటికే వ్యవసాయంలో డ్రోన్లు ఎంతో అధికంగా సాయపడుతున్నాయి. కూలీల కొరత సమస్యను అధిగమించేలా చేస్తున్నాయి. ఈక్రమంలో తాజాగా రోబో అడుగుపెట్టి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతోంది. కూలీలు, ఖర్చులను తగ్గించడంలో కీలకపాత్ర పోషించనుంది. దేశీయంగా రూపొందిన ఈ బహుళ ప్రయోజనకారికి రోజుకోసారి బ్యాటరీ చార్జ్ చేస్తే 3నుంచి 5 గంటలపాటు సేవలందిస్తుంది. రోటావేటర్ ,బ్లేడ్, నాగలి,బూమ్ స్ప్రేయర్,మిస్ట్ బ్లోవర్‌లను ఇముడ్చుకున్న ఈ రోబో రోజుకు 40 నుంచి 50 మంది కూలీల పని చేయగలదు. స్ప్రేయర్‌తో మందులను పిచికారి చేస్తుంది. 30 నుంచి 40 శాతం వరకు కెమికల్స్ వృథాను అరికడుతుంది. డీజిల్ అవసరంలేదు. దీంతో కర్బన్ ఉద్గారాలూ తగ్గుతాయి.

## వేమన నాటక ప్రదర్శనకు అనుమతి

### ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి వెల్లడి



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే మార్చి నెలలో యోగివేమన విశ్వవిద్యాలయంలో అలానే కడప పట్టణంలో రెండు రోజులు యోగివేమన నాటకాన్ని ప్రదర్శించడానికి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అనుమతి ఇచ్చినట్లు యోగి వేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి తెలిపారు. మంగళవారం వైవియు వీసీ చాంబర్లో ప్రసిద్ధ నేత్ర వైద్య నిపుణులు రాజా వెంగళరెడ్డి, పిల్లా కుమారస్వామి రెడ్డి తో కలిసి మల్లికార్జున రెడ్డి వేమన నాటకాన్ని ప్రదర్శించడానికి అనుమతి కోరుతూ వీసీ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ వేమన భావజాలాన్ని సామాన్య జనం చెంతకు తీసుకువెళ్లాలని, అది ఒక్క నాటక ప్రదర్శన ద్వారానే సాధ్యమవుతుందని తెలపగానే వీసీ ప్రొ. రాజశేఖర్ నాటక ప్రదర్శనకు అనుమతించడం అభినందనీయమన్నారు. ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ స్పందిస్తూ వేమన సమాజానికి అందించిన శక్తివంతమైన బోధనలు ఈనాటి సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని,విశ్వవిద్యాలయం ఆధ్వర్యం లో సాంస్కృతిక సాహిత్య కళా రంగాల ద్వారా వేమన కీర్తిని విశ్వవ్యాప్తం చేస్తామని, అందుకు మా వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో యోగివేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు నల్ల పురెడ్డి ఈశ్వర్ రెడ్డి, విభాగాధిపతి ఆచార్య ఎం ఎం వినోదిని, జువాలజీ విభాగ సహ ఆచార్యులు ఎన్ వెంకటరామిరెడ్డి,జె.వి.వి శివరామ్, హరినాథ్ రెడ్డి, కుమారస్వామి రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా సర్వేయర్ల సమస్యలు పరిష్కరించాలి

### విలేజ్ సర్వేయర్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ నాయకుల డిమాండ్




కడప, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సర్వేయర్లు రీ--సర్వే విధానంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నామని విలేజ్ సర్వేయర్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ జిల్లా అధ్యక్షుడు మనోజ్ కుమార్, ఉపాధ్యక్షుడు హరినాథ్ రెడ్డి,సెక్రెటరీ శివారెడ్డి లు డిమాండ్ చేశారు.రిసర్వే పూర్తైన గ్రామాల్లో రైతుల అభిప్రాయాలను ఐవిఆర్‌ఎస్ కాల్స్ ద్వారా సేకరించి, వాటి ఆధారంగానే తదుపరి రీ--సర్వే ప్రాజెక్టులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఎస్‌ఓపి ప్రకారం తగిన కాల వ్యవధి కేటాయించకుండా రీ--సర్వే పనులపై ఒత్తిడి పెంచడం వల్ల భూవివాదాలు, రికార్డు లోపాలు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. రిసర్వే గ్రామాల్లో వీఆర్‌ఓ, ఆర్‌ఎస్డిటి సహా సంబంధిత రెవెన్యూ సిబ్బంది తప్పనిసరిగా హాజరై, అడంగల్ ఎక్సెస్, ఆర్‌ఓఆర్ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. రిసర్వే జరుగుతున్న గ్రామాల్లో ఎఫ్ లైన్, పటా సబ్ డివిజన్ వంటి ల్యాండ్ సర్వీసులను తాత్కాలికంగా మండల సర్వేయర్లకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.రిసర్వే పూర్తైన గ్రామాలకు సంబంధించిన బిల్లులు నేరుగా గ్రామ సర్వేయర్ల ఖాతాల్లో జమ చేయాలని, ప్రతి గ్రామ సర్వేయర్?కు ల్యాప్?టాప్, మండలానికి ప్రింటర్, గ్రౌండ్ ట్రూతింగ్ టీంకు రోవర్ వాహనం మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అధిక పనిభారం కారణంగా ఉదయం తొందరగా, అర్ధరాత్రి వరకు పని చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, కేవలం ఆఫీస్ పని గంటలలో మాత్రమే విధులు నిర్వహించేందుకు అనుమతించాలని కోరారు. ఐవిఆర్‌ఎస్ కాల్స్ ఆధారంగా గ్రౌండ్ రిపోర్ట్ లేకుండా సస్పెన్షన్లు విధించడం వల్ల మానసిక ఒత్తిడి పెరుగుతోందని తెలిపారు. గ్రామ సర్వేయర్ల ప్రమోషన్లు, పే స్కేల్ అంశాలపై కూడా స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు. ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసిన గ్రామ సర్వేయర్లకు గ్రేడ్--1 పదోన్నతులు, పే ప్యారిటీ అమలు చేయాలని, టెక్నికల్ స్కిల్స్?కు ప్రత్యేక పే స్కేల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ నెల 18 లోపు ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లేదా శ్వేతపత్రం విడుదల కాకపోతే, జనవరి 19 నుంచి రీ--సర్వేతో పాటు భూసంబంధిత సేవలకు సహాయ నిరాకరణకు దిగుతామని హెచ్చరించారు.

## యంగ్ డెమోక్రాట్స్ దేశవ్యాప్త విస్తరణ

### అన్ని రాష్ట్రాల్లో రాష్ట్ర సంఘటన కమిటీల ఏర్పాటు

### అడ్వకేట్ రేణు దేవి సింగ్




**కడప మేజర్‌న్యూస్:** మంగళూరు, కర్ణాటక సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్డిపిఐ) యువజన విభాగమైన యంగ్ డెమోక్రాట్స్‌ను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు అన్ని సాధ్యమైన రాష్ట్రాల్లో రాష్ట్ర సంఘటన కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు యంగ్ డెమోక్రాట్స్ జాతీయ కన్వీనర్ అడ్వకేట్ రేణు దేవి సింగ్ ప్రకటించారు. జనవరి 22, 2026న మంగళూరులో విజయవంతంగా నిర్వహించిన మొదటి జాతీయ సంఘటన కమిటీ సమావేశం అనంతరం ఆమె ఈ ప్రకటన చేశారు.అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ అడ్వొకేట్ రేణు దేవి సింగ్, జాతీయ సంఘటన కమిటీ సమావేశం యంగ్ డెమోక్రాట్స్‌కు ఒక చారిత్రాత్మక ఆరంభమని, జాతీయ స్థాయిలో క్రమబద్ధమైన, ప్రజాస్వామ్యాత్మకమైన, క్రమశిక్షణతో కూడిన యువజన ఉద్యమానికి బలమైన పునాది వేసిందని తెలిపారు.యంగ్ డెమోక్రాట్స్ దృష్టిని గ్రామ స్థాయికి తీసుకెళ్లేందుకు, ప్రాంతీయ వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తూ, ఒకే ప్రజాస్వామ్య విలువలతో పనిచేసే రాష్ట్ర సంఘటన కమిటీల ఏర్పాటు తదుపరి ముఖ్యమైన కార్యాచరణగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర సంఘటన కమిటీల ఏర్పాటు ద్వారా యంగ్ డెమోక్రాట్స్ నిజమైన జాతీయ యువజన ఉద్యమంగా ఎదుగుతుంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో యువత ఎదుర్కొంటున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యం దీనివల్ల ఏర్పడుతుంది" అని ఆమె అన్నారు. ఈ కమిటీలు కేడర్ అభివృద్ధి, రాజకీయ అవగాహన, సమస్యల ఆధారిత ఉద్యమాలు మరియు యువతలో ప్రజాస్వామ్య నాయకత్వ నిర్మాణంపై దృష్టి సారిస్తాయని వివరించారు. నేటి భారత దేశంలో సూత్రబద్ధమైన, విలువలపై ఆధారపడిన యువజన సంస్థ అత్యవసరమని అడ్వొకేట్ రేణు దేవి సింగ్ పేర్కొన్నారు."డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రతిపాదించిన సామాజిక ప్రజాస్వామ్య ఆలోచన రాజకీయ ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం, సమానత్వం, సోదరభావం, ప్రతి ఒక్కరి గౌరవంతోనే నిలబడగలదన్న భావన యంగ్ డెమోక్రాట్స్ కు ప్రేరణ" అని ఆమె తెలిపారు. అసమానతలు, భయం అణచివేత పెరుగుతున్న ఈ కాలంలో, రాజ్యాంగ విలువలు, సమగ్ర ప్రజాస్వామ్యాన్ని దృఢంగా కాపాడే యువజన ఉద్యమం దేశానికి అవసరమని ఆమె అన్నారు.అధికారవాదం, మత విభజనకు వ్యతిరేకంగా న్యాయం, శాంతి, ప్రజాస్వామ్య ప్రతిఘటనకు కట్టుబడి ఉన్న సామాజికంగా చైతన్యవంతమైన కొత్త తరం యువ నాయకులను తయారు చేయడమే యంగ్ డెమోక్రాట్స్ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.దేశవ్యాప్తంగా ఉన్న యువత, విద్యార్థులు, వృత్తి నిపుణులు, సామాజిక కార్యకర్తలు రాష్ట్ర సంఘటన కమిటీల ఏర్పాటులో భాగస్వాములై, సామాజిక మార్పుకు అంకితమైన బలమైన ప్రజాస్వామ్య యువ వేదికను నిర్మించేందుకు ముందుకు రావాలని జాతీయ కన్వీనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఏ. చట్టాన్ని అమలు చేయాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి డిమాండ్

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలం, నంది మండలం గ్రామంలో మంగళవారం నాడు కడప జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్. డి. విజయ జ్యోతి పర్యటించారు..వి. బి. జి రామ్ జి చట్టాన్ని ఎం.జీ.ఎన్‌ఆర్.జీ.ఏ స్థానంలోకి తీసుకురావడం, ఉన్న చట్టాన్ని తీసివేసి కొత్త చట్టాన్ని అమలు చేయాలన్న ఉద్దేశాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకోవటం సమంజసంగా లేదని ఆ ఉద్దేశాన్ని విడనాడాలని పేర్కొంటూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉంటే కేంద్రం 90% నిధులు, రాష్ట్ర ప్రభుత్వం 10% మాత్రమే నిధులు ఇవ్వడం వల్ల ఇప్పటివరకు ఇబ్బంది లేకుండా ఉపాధి కూలీలకు పని దొరకడమే కాకుండా కూలీల సొమ్ము ఎవరి బ్యాంకు ఖాతాల్లో వాళ్లకు చేరేవని అలా కాకుండా కొత్త చట్టాన్ని అమలు చేస్తే కేంద్రం 60%, రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు సమకూర్చాలని అందువల్ల రాష్ట్ర ప్రభుత్వశీ ఈ నిధులను సమకూర్చలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తి నిర్వీర్యం చేస్తుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహబూబ్ భాషా ఆధ్వర్యంలో, జరగడం విశేషం... కార్యక్రమానికి కమలాపురం



నియోజకవర్గంకాంగ్రెస్ ఇంచార్జ్ మీగడ అశోక్ కుమార్ రెడ్డి, కడప నగర అధ్యక్షుడు సయ్యద్ గౌస్ పీర్, జిల్లా ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్,, కాంగ్రెస్ పార్టీ నాయకులు హరిప్రసాద్, జాబిర్ అలీ షామీర్ ,హుస్సేన్ సిద్దిక్ ముబారక్ ,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీలలో 100% పనులు వసూలు చేయాలి

దువ్వూరు, మేజర్ న్యూస్ : గ్రామపంచాయతీలో 100% పన్నులు వసూలు చేయాలని, స్వచ్ఛ రథం అమలు తీరు పైన, ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పైన పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించినట్లు మండల అభివృద్ధి అధికారి జె. సుబ్బారెడ్డి తెలిపారు. మంగళవారము స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు డిప్యూటీ ఎంపీడీవోలు హరికృష్ణ యాదవ్, వెంకటరమణరెడ్డి లతో కలసి ఎంపీడీఓ సుబ్బారెడ్డి పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు పంచాయతీలలో ప్రతి ఇంటి కి పన్నులు వసూలు చేయాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన స్వచ్ఛరథం పైన సమీక్ష సమావేశం నిర్వహించాలన్నారు. ఐ విఆర్ఎస్ కాల్స్ మీద దృష్టి పెట్టాలని తెలిపారు. మీ పంచాయతీ గ్రామాలలో ప్రతి విషయమును, ప్రభుత్వం అందిస్తున్నపథకాలను గురించి ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు హరికృష్ణ యాదవ్, వెంకటరమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వై.వీ.యూ లో... క్యాంపస్ డ్రైవ్

వై వి యు పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : యోగి వేమన విశ్వవిద్యాలయం ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఈ నెల 28,వ తేదీ ఆఫ్?లైన్ రిక్రూట్? మెంట్ డ్రైవ్?ను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ టి. శ్రీనివాస్ తెలిపారు. బెంగళూరులోని 24- 7 ఎం.ఐ కంపెనీ ఉద్యోగుల ఎంపికలకు వైవీయూకు వస్తోందన్నారు.ఎం.ఎస్ ఆఫీస్ పై ప్రాథమిక జ్ఞానంతో కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఉండాలన్నారు. రెండు రౌండ్లు ఇంటర్వ్యూ (ఆన్‌లైన్ అసెస్‌మెంట్, హెచ్ ఆర్ రౌండ్, ఆపరేషనల్ (ఓపిఎస్) రౌండ్ )ఉంటుందన్నారు. విద్యార్థులందరూ వారి రెజ్యూమ్ హార్డ్ కాపీతో నూతన పరిపాలనా భవనంలోని ప్లేస్‌మెంట్ సెల్ లో ఉదయం 9:30 గంటలకు హాజరు కావాలని సూచించారు.

## వై.వి.యు, కు బంగారు పతకం




వై వి యు పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : పంజాబ్ రాష్ట్రంలోని చండీగర్ పంజాబ్ యూనివరిటీ లో జరుగుతున్న వెయిట్ లిఫ్టింగ్ పురుషుల విభాగంలో యోగి వేమన విశ్వవిద్యాయానికి చెందిన నీలమ్ సోపిన్ అనే విద్యార్థి 60 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఈయన స్నాచ్ విభాగంలో 1/2 కిలోలు, క్లీన్ అండ్ జెర్క్ విభాగంలో 125 కేజీలు మొత్తంగా 237 కేజీల బరువునెత్తి విశ్వవిద్యాలయానికి బంగారు పతకం సాధించాడు. ఇదే విద్యార్థి ఈస్ట్ సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో కాంక్ష పతాకాన్ని పొందారు. విశ్వవిద్యాలయానికి బంగారు పతకం లభించడం పట్ల విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, కులసచివులు ఆచార్య పుత్తా పద్మ, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. శ్రీనివాస్, వ్యాయామవిద్య, క్రీడాశాస్త్ర శాఖాధిపతి డాఎం కె. రామ సుబ్బారెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ నీలం సోపిన్ ను అభినందించారు

## జయరామిరెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల మండలం సిద్దవరం గ్రామ పంచాయతీ అగ్రహారం గ్రామానికి చెందిన (రిటైర్డ్ టీచర్) సన్నపురెడ్డి జయరామిరెడ్డి మంగళవారం మరణించారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి, వైస్ ఎంపీపీ సీఎం భాష, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, సర్పంచులు చిత్తా రవిప్రకాష్ రెడ్డి, తిమ్మారెడ్డి రఘునాథరెడ్డి, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు రాళ్లపల్లి నరసింహులు, గాజులపల్లె రవిచంద్ర రెడ్డి, రాజీవ్ భాష, చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, వెంకటసుబ్బయ్య, జెకె, డీలర్ రమణారెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగళ్లపై విస్తృత తనిఖీలు

### నిబంధనల ప్రకారమే సరుకుల విక్రయం చేయాలి

### రైతులకు అవసరమైనవే సరఫరా చేయాలి

### వల్లూరు ఎస్సై శివనాగిరెడ్డి..



వల్లూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గణేష్ పురం గ్రామంలో ఉన్న జనరల్ స్టోర్స్, కూల్ డ్రింక్స్ షాపులు, తినుబండారాల అంగళ్లు, అలాగే ఎరువులు, పురుగుమందులు విక్రయించే అంగళ్లను మంగళవారం వల్లూరు ఎస్సై శివనాగిరెడ్డి విస్తృతంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా అంగళ్లలో విక్రయిస్తున్న అన్ని రకాల వస్తువులు నిబంధనల ప్రకారం తగిన రేట్లకే అమ్ముతున్నారా లేదా అన్నది పరిశీలించారు, ముఖ్యంగా తినే పదార్థాలు, కూల్ డ్రింక్స్, ఇతర వినియోగ వస్తువులు డేట్ ఎక్స్?పైర్డ్ కాకుండా ఉండాలని, ప్రజారోగ్యానికి హాని కలిగించే వస్తువులు విక్రయించరాదని అంగళ్ల యజమానులకు సూచించారు, అలాగే పురుగుమందులు, ఎరువులు విక్రయించే అంగళ్లలో ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించి, రైతులకు అవసరమైన వాటినే సరఫరా చేయాలని తెలిపారు, రైతులను ముందుగా గుర్తించి, వారి పంటలకు అవసరమయ్యే విధంగా మాత్రమే ఎరువులు, పురుగుమందులు అందించాలని సూచించారు, అనవసరంగా లేదా అధికంగా విక్రయించడం ద్వారా రైతులను నష్టపెట్టరాదని హెచ్చరించారు, నిబంధనలకు విరుద్ధంగా డేట్ ఎక్స్?పైర్డ్ సరుకులు, నాణ్యత లేని పదార్థాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు, ప్రజల ఆరోగ్యం, రైతుల భద్రతగా వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ ప్రజలకు, రైతులకు నాణ్యమైన సరుకులు అందించాలని సూచించారు, ఈ తనిఖీలతో వ్యాపారుల్లో ప్రజలు కూడా నిబంధనల ఉల్లంఘనలపై సమాచారం అందించాలని కోరారు..

## ఎమ్మెల్యేతో సమావేశమైన ఐటీసి కంపెనీ మరియు సివిపిపి అధికారులు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఐటిసి కంపెనీ వారు సిఎస్ఆర్ నిధుల కింద ప్రొద్దుటూరు మున్సిపాలిటీ సహకారంతో చెత్తను తడి చెత్త - పొడి చెత్తగా వేరు చేసి, గ్రీన్ అంబాసిడర్ల ద్వారా సేకరణ చేస్తున్నారు. సేకరించిన పొడి చెత్తను వారు రీసైక్లింగ్ చేసి,ఈ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రొద్దుటూరు మెటీరియల్ రీసైక్లింగ్ ఫెసిలిటీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. అదే విధంగా ఆ కేంద్రానికి అవసరమైన పరికరాలన్నింటిని కూడా ఐటిసి కంపెనీ వారే సమకూర్చి తీసుకువస్తారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఐటిసి మేనేజింగ్ పార్టనర్ రామచంద్రయ్య, మున్సిపాలిటీ కమిషనర్ రవిచంద్రారెడ్డి, రాజుపాలెం ఎండివొ రామనాథ రెడ్డి, ప్రొద్దుటూరు ఎంపిడివొ సూర్యనారాయణ రెడ్డి, మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రజల అవసరాల సేకరణ




రాజుపాళెం,మేజర్ న్యూస్; గ్రామాల్లోని ప్రజల అవసరాలను గుర్తించే కార్యక్రమంలో భాగంగా మన ఊరు-మన రాజుపాళెం పోస్టర్ ను మంగళవారం ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది ఎంపీడీవో రామనాథరెడ్డి ఆధ్వర్యంలో పిఫోర్ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సభ్యులు మండల పరిషత్ అధికారులు గ్రామ పంచాయతిల అధికారులు ప్రజల అవసరాలను గుర్తించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది అందులో భాగంగానే ఈ పోస్టర్ ను విడుదల చేశారు అధికారులు ఒక టీమ్ గా ఏర్పడి గ్రామాల్లోని ప్రజలకు ముందస్తుగా సమాచారం అందించి వారి అవసరాలను గుర్తిస్తారు ఆర్థిక ఆర్థికేతర అవసరాలను వర్గీకరించి ప్రాధాన్యత క్రమంలో రోడ్లు డ్రైనేజీలు ఇతర మౌలిక సదుపాయాలు సమకూర్చడం జరుగుతుంది ప్రజలను మండల కార్యాలయం చుట్టూ తిప్పకుండా వారి అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే సహకారంతో కృషి చేస్తామని ఎంపీడీవో తెలిపారు.

## పాదర్ కందుల సురేష్‌కి సామాజిక సేవ అవార్డు..!



బద్వేలు మేజర్ న్యూస్ : బద్వేల్ నియోజకవర్గం లోని కాశినాయన మండలం గంగన్న పల్లెకు చెందిన పాదర్ కందు ల సురేష్ కిసామాజిక సేవ అవార్డు రావడం పట్ల స్థానికులు అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు . వరదల్లోచిక్కుకున్న ప్రజలకు ఎనలే ని సేవలు అందించిన పాదర్ కందు ల సురేష్ సిఎమ్ఎఫ్ కు సామాజిక సేవ అవార్డుతో సత్కరించబడ్డారు. సిధ్వాన్ జమితాసరావన్, గుర్దాస్ పూర్‌లోని అవర్ లేడీ ఆఫ్ లూర్డ్స్ కాథలిక్ చర్చి విచారణ గురువు పాదర్ కందు ల సురేష్ సిఎమ్ఎఫ్ గుర్దాస్‌పూర్ జిల్లా డిప్యూటీ కమిష నర్ శ్రీ అదిత్య ఉప్పల్, ఐఎఎస్ చే 26 జనవరి 2026 రిపబ్లిక్ దేసంద ర్భంగా జిల్లాలో ఇటీవల జరిగిన వరదల సమయంలో సకాల సహాయం కరుణాపూరిత సేవలను గుర్తించి అవార్డును అందించి సత్క రించారు. ఈ అవార్డు వివిధ శాఖల జిల్లా అధికారులు, రాజకీయ నాయకుల సమక్షంలో ప్రదానంచేయబడింది. వరద బాధిత కుటుంబాలకు ఫాదర్ సురేష్ అందించిన సకాల సహాయం, కరుణాపూరిత సేవలు జిల్లా పరిపాలన చే అత్యధికంగా ప్రశంసించబడ్డాయి.

## పులివెందుల సమస్యలపై మంత్రి కొల్లు రవీంద్రతో బీటెక్ రవి భేటీ



పులివెందుల మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు కొల్లు రవీంద్ర ని, పులివెందుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్?ఛార్జ్ మరియు మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతిలోని సచివాలయంలో జరిగిన ఈ భేటీలో నియోజకవర్గ అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో గనులు, భూగర్భ వనరుల శాఖకు సంబంధించి నెలకొన్న వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర మౌలిక సదుపాయాల ఇబ్బందులను కూడా వివరించారు. గత కొంతకాలంగా పెండింగ్?లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి, నియోజకవర్గ ప్రజలకు ఊరట కలిగించాలని కోరారు. ?దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. పులివెందుల నియోజకవర్గ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బిటెక్ రవి ప్రస్తావించిన ప్రతి అంశాన్ని పరిశీలించి, యుద్ధప్రాతిపదికన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

### సేవా తత్పరుడు డాక్టర్ కోలా

### ఉచిత శిబిరాన్ని ప్రారంభించిన వైయస్ మధు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని సిఎస్ఐ చర్చి గౌడ్ లో దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలాప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి, గుండె, దంత ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సిఎస్ఐ చర్చ్ ట్రెజరర్ వైయస్ మదన్మోహన్ రెడ్డి, సి ఎస్ ఐ చర్చి ఫాదర్ థామస్ బాబులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైయస్ మధు మాట్లాడుతూ డాక్టర్ కోలాప్రసాద్ సేవా తత్పరుడని, ఈయన ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. కంటి, గుండె ,దంత పరీక్షలకు సంబంధించి కులాలకు మతాలకు అతీతంగా 550 మంది పైనప్రజల పాల్గొని వారికి సమస్యలను డాక్టర్లకు వివరించి పరీక్షలుచేయించుకున్నారన్నారు. వ్యాధిని బట్టి డాక్టర్లు మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. పేద ప్రజల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు కోలా ప్రసాద్ మరెన్నో నిర్వహించాలని ఆయన ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందుగా బిఆర్ అంబేద్కర్, మదర్ తెరిసా చిత్రపటాలకు వారు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైయస్ మదన్ మోహన్ రెడ్డిని, చర్చి ఫాదర్ బాబును,ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన డాక్టర్లను కోలా ప్రసాద్ దుశ్శాలవాలతో, పూలహారాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ప్రశాంత్, దేవరాజు కృప రాజు, డేవిడ్ రాజు, క్రాంతి రాజు ,ఆనంద్ పాల్, రెడ్డి ప్రకాష్ రాజు, శీనన్న, ప్రభాకర్, చిన్నప్ప, కోలా యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డబ్ల్యు పిఆర్ఎస్‌లు ఫీల్డ్ లో పడుతున్న ఇబ్బందులపై చర్చ



కడప, మేజర్‌న్యూస్ : డబ్ల్యూ పిఆర్ఎస్‌లు ఫీల్డ్‌లో పడుతున్న ఇబ్బందులు ఎన్ఫోర్స్మెంట్‌లో జరుగుతున్న ఇబ్బందుల గురించి చర్చించుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్షులు గోపీచంద్ నగర అధ్యక్షులు నాగార్జున లు తెలిపారు. మంగళవారం మీ సందర్భంగా కడప నగరం వైయస్సార్ ప్రెస్ క్లబ్లో వారు మీడియాతో మాట్లాడుతూ జాబ్‌లో జాయిన్ అయ్యి ఆరు సంవత్సరాలు దాటినా కూడా ఇప్పటివరకు ఎటువంటి ప్రమోషన్స్ కూడా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపైన ప్రభుత్వం దృష్టికి సర్వీసు రూల్స్ ను ప్రమోషన్ ఫిక్స్ చేయాలని కోరారు. అనంతరం కడప డబ్ల్యూ పిఆర్ఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది. పై అధికారుల ఒత్తిడిలపై ఇటీవల జరిగిన మరణాలను గురించి ఆవేదన చెందారు. అధికారుల ఒత్తిడితో రాష్ట్రంలో సచివాలయ ఉద్యోగుల మరణించడం చాలా దురదృష్టకరమని తెలియజేశారు. బిఎల్ఓలో డ్యూటీలు ఒకపక్క జాబ్ చాట్లో శాఖా పరమైన డ్యూటీలు ఒకపక్క జి ఎస్ డబ్ల్యూ ఎస్ సర్వేల పైన ఒకపక్క ఇలా లెక్కలేనన్ని డిపార్ట్మెంట్లను వారిపై అజమాసి చేస్తూ సచివాలయ ఉద్యోగులను ఒత్తిడికి గురవుతున్నామన్నారు . ఈ కార్యక్రమంలో సెక్రెటరీ మహేష్, ట్రెజరీ రామసుబ్బారెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సమ్మెతో ఆగిన బ్యాంకు సేవలు

సందేపల్లి మేజర్‌న్యూస్ : బ్యాంకు ఉద్యోగుల సమ్మె కారణంగా సంబేపల్లి సంబేపల్లి స్టేట్ బ్యాంక్ సంబేపల్లి శెట్టిపల్లి లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ దేవపట్ల లోని కెనరా బ్యాంక్ మూతపడ్డాయి. ఖాతాదారులు నగదు కోసం ఇబ్బందులు పడ్డారు. 24 నాలుగో శనివారం సెలవు లాగా 25 ఆదివారం సెలవు 26సోమవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా అధికారిక సెలవుతో వరుసగా మూడు రోజులు సెలవులు వచ్చాయి. 27 ఉద్యోగుల సమ్మె కారణంగా బ్యాంకులో తెరుచుకోకపోవడంతో వరుసగా నాలుగు రోజులు సెలవులు రావడంతో సంబేపల్లి స్టేట్ బ్యాంక్ సంబేపల్లి శెట్టిపల్లి లోనే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులు దేవపట్ల లోని కెనరా బ్యాంకు నాలుగు రోజులు మూతపడడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వారానికి ఐదు రోజులు పని విధానాన్ని అమలు చేయాలన్న ప్రధాన డిమాండ్ కోరుతూ బ్యాంకు యూనియన్ల ఐక్యవేదిక పిలుపుమేరకు సమ్మె చేశాయి. అంతేకాక ఏటీఎంలో మూత వేయడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. నాలుగు రోజుల పాటు వరుసగా బ్యాంకులు మూతపడడంతో నగదు బదిలీల కోసం ఇబ్బందులకు గురయ్యారు.

## పందిళ్ళపల్లె గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

### మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి




**కమలాపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఎర్రగుడిపాడు మరియు పందిళ్ళపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి . రబీలో సాగు చేసే పంటలకు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులను ఉద్దేశించి తెలిపారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి సాగు ఖర్చును తగ్గించుకోవచ్చని తెలిపారు. రసాయన ఎరువుల వాడకం పురుగుమందుల వాడకాన్ని తగ్గించుకొని, జీవన ఎరువులు, జీవ నియంత్రణ కారకాల వినియోగాన్ని పెంచుకోవాలని తెలియజేశారు. రైజోబియం అజోస్పైరిలం అజటోబక్టర్ వంటి నత్రజని స్థిరీకరించే జీవన ఎరువులను 200 కిలోల పశువుల ఎరువు లేదా వానపాము ఎరువులు తో కలిపి ఎకరాకు రెండు కిలోల చొప్పున వినియోగించాలని తెలిపారు అలాగే భాస్వరాన్ని కరిగించే జీవన ఎరువులైన పి ఎస్ బి పొటాషిని కరిగించే జీవన ఎరువులైన కె ఆర్ బి అంటే జీవన ఎరువులను వినియోగించి రసాయని ఎరువుల వాడకాన్ని తగ్గించవచ్చని తెలియజేశారు. భూమి ద్వారా మరియు నీటి ద్వారా వ్యాప్తి చెందే తెగుళ్లను నివారించుటకు జీవ నియంత్రణ కారకాలైన ట్రైకోడెర్మా విరిడి మరియు సుడోమోనాస్ లు బాగా ఉపయోగపడతాయని తెలిపారు. నూనె గింజ పంటల సాగులో తప్పనిసరిగా నత్రజని బాసరము పొటాషితో పాటు సూక్ష్మ పోషకాలైన జింకు బోరాన్ మెగ్నీషియం ఐరన్ వంటివి తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. చిరుధాన్యాలైన అరిక కొర్ర సజ్జ జొన్న రాగి వంటి పంటల ను పండించినట్లయితే పంట మార్పిడి జరిగి అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఆలస్యంగా వరి నాట్లు వేసినప్పుడు ప్రధాన పొలంలో ఆకు ఈనెల మీద తుప్పుమచ్చలు ఉండి మొక్క గెడస బారిపోయి ఎరువులు వేసినా కూడా ఎదగకపోయినప్పుడు జింకులోపంగా నిర్ధారించుకుని రెండు గ్రాములు జింక్ సల్ఫేట్ లీటర్ నీటిలో కలిపి ఐదు రోజుల వ్యవధిలో రెండుసార్లు విధిగా పిచికారి చేసుకోవాలని తెలిపారు అవసరానికి మించి కాంప్లెక్స్ ఎరువులు పైపాటుగా వేయరాదని విచక్షణారహితంగా రసాయన ఎరువులు వేయడం వలన సస్యరక్షణ ఖర్చు పెరిగే అవకాశం ఉంది కావున పంట నాటిన మొదటి దశలోని ఎకరానికి 20 చొప్పున పసుపు తెలుపు నీలం రంగు జిగురు అట్టలు, నాలుగు నుంచి 8 వరకు లింగాకర్షక బుట్టలు, మరియు పక్షిస్తావరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. పంట వేసిన మొదటి 15 రోజులలోపు వేప నూనె లేదా వేప కషాయము పిచికారీ చేసినట్లయితే రసం పీల్చే పురుగులు మరియు ఆకు తినే పురుగుల తీవ్రత తగ్గుతుందని, అదేవిధంగా గుడ్డు దశ నుంచి నివారించవచ్చని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నిహారిక జమాలమ్మ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సోనీ గంగావతి మరియు రైతులు పాల్గొన్నారు

## మాట నిలబెట్టుకున్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు

### టిడిపి మండల అధ్యక్షుడు ఎస్.పి.జి.ఆర్.

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** గత నెలలో – కడప జిల్లా – కమలాపురం నియోజకవర్గం – పెండ్లిమర్రి మండలంలో – "అన్నదాత సుఖీభవ" – రెండవ విడత రైతుల అకౌంట్‌లకు నగదు జమ కార్యక్రమంలో పెండ్లిమర్రి మండలం – చెర్లోపల్లి పంచాయతీ పగడాల పల్లె లోని పంట పొలాలు పరిశీలిస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన పుల్లిర్పు కొండమ్మ పంట పొలంలో పని చేసుకుంటున్న క్రమంలో నారా చంద్రబాబు నాయుడు ఆమెను కలసి కూలి పని ఎలా సాగుతుంది అని అడిగిన క్రమంలో – నాకు ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఉన్నాయి – వయసు సహకరించడం లేదు – చాలా ఇబ్బందులలో ఉన్నాను అని బాధలు వివరించగా చలించిన – ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం మంగళవారం నాడు కడప జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పుల్లిర్పు కొండమ్మకు రూ. 2 లక్షల చెక్కును అందుకోవడం గమనార్హం ఈ కార్యక్రమంలో పెండ్లిమర్రి డిప్యూటీ తాసిల్దార్ – నరసింహులు పెండ్లిమర్రి మండల టీడీపీ కన్వీనర్ గంగిరెడ్డి రెడ్డి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థి గోపిరెడ్డి దత్తాత్రేయ రెడ్డి స్కాలర్షిప్ ప్రకటన

**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** 2004వ సంవత్సరంలో కె.ఎస్.ఆర్.ఎం. ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ విభాగంలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన పూర్వ విద్యార్థి గోపిరెడ్డి దత్తాత్రేయ రెడ్డి, తన తండ్రి స్వర్గీయ గోపిరెడ్డి వీరారెడ్డి జ్ఞాపకార్థం కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్?ను ప్రకటించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ రెడ్డి మాట్లాడుతూ, విద్య ద్వారా జీవితాల్లో మార్పు తీసుకురావచ్చని తన తండ్రి గోపిరెడ్డి వీరారెడ్డి గట్టిగా నమ్మేవారని తెలిపారు. కష్టపడి, క్రమశిక్షణతో పనిచేయాలని తనను ఎప్పుడూ ప్రోత్సహించేవారని గుర్తు చేశారు. ఆ విశ్వాసానికి ప్రతిరూపంగానే ఈ స్కాలర్షిప్?ను ప్రారంభించామని చెప్పారు. "ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు. తమ విద్యా ప్రయాణంలో అంకితభావంతో కృషి చేస్తున్న విద్యార్థులకు నా కృతజ్ఞతా ప్రకటన'' అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు కళాశాలలో గడిపే సమయాన్ని విలువైనదిగా భావించి, కష్టపడాలని, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. ఈ రోజు పొందే అనుభవాలే రేపటి విజయానికి పునాదిగా మారుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నిర్వాహక అధికారి, కళాశాల అలుమ్ని డీన్ ప్రొఫెసర్ ఎన్. అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఈ స్కాలర్షిప్ విద్యార్థుల కష్టం, క్రమశిక్షణకు కొలమానం అని అన్నారు. నిరంతర కృషి శక్తిని ఎప్పుడూ తక్కువ అంచనా వేయవద్దని, భవిష్యత్తులో విద్యార్థులు కూడా తమ శక్తి మేరకు సమాజానికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. గత విద్యా సంవత్సరానికి గాను ప్రథమ స్థానాల్లో ఉత్తీర్ణత సాధించిన 1వ, 2వ, 3వ సంవత్సరం విద్యార్థులకు చెక్కుల రూపంలో స్కాలర్షిప్?లు అందజేశారు. కార్యక్రమాంతంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ.ఎన్. ప్రసాద్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ఇఈఈ విభాగాధిపతి, అధ్యాపక బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

